# సూర్య

చిత్తూరు | తిరుపతి

బుధవారం | 21 ఫిబ్రవరి 2024 | పేజీలు 8








## కాసులు ఇస్తే కానీదేముంది!!

కాసులు ఇస్తే కానిదేముంది అన్నట్లుగా అవినీతికి అడ్డాగా మామూళ్లకు కేరాఫ్ గా పాకాల సబ్ రిజిస్టర్ కార్యాలయం తయారైందన్న బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక్కడ సంబంధిత అధికారులకు చేయి తడిపితేనే ఏ ఫైల్ అయినా ముందుకు వెళ్తుందని, దళారులుగా అవతారం ఎత్తిన డాక్యుమెంట్ రైటర్ల అక్రమ సంపదలతో రూ, కోట్లకు పడగలు ఎత్తుతున్నారనీ విశ్వసనీయ సమాచారం. జిల్లా ప్రభుత్వ ఉన్నత అధికారుల సరైన పర్యవేక్షణ లేని కారణంగా పాకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రైతులు తమ భూమిని విక్రయించాలన్న, కొనుగోలు చేయాలన్న భూములు రిజిస్టేషన్ చేసుకోవాలంటే మామూళ్లు ఇస్తేనే రిజిస్ట్రేషన్ ఫైళ్లు ముందుకు సాగుతోందని పలువురు భూమికొనుగోలు,విక్రయదార్లు ఆరోపిస్తున్నారు.

- మామూళ్లకు అడ్డగా పాకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం
- అధికారులకు చేయి తడిపితేనే ఏ ఫైల్ అయినా ముందుకు దళారులుగా అవతారమెత్తిన డాక్యుమెంట్ రైటర్లు అక్రమ సంపాదనతో రూ,కోట్లకు పడగలెత్తుతున్న వైనం
- నేను నిజాయితీగా ఉంటే నాపై అధికారులకు ఫిర్యాదు పాకాల సబ్ రిజిస్టేర్ వెల్లడి

ఐరాల,(మేజర్ న్యూస్)

సిబ్బందికి ఇవ్వాలని డాక్యుమెంట్ రైటర్ల దందాలి పాకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో పాకాల, పెనుమూరు,ఐరాల, వంటి మండలాలు నుంచి భూములు,ప్లాట్లు కొనుగోలు,విక్రయదార్లు రిజిస్టేషన్ కోసం వస్తుంటారు. దీనిని అదునుగా తీసుకున్న సబ్ రిజిస్ట్రార్ , సీనియర్ అసిస్టెంట్,జూనియర్ అసిస్టెంట్,డేటా ఎంట్రీ , లకు మామూళ్లు ఇవ్వాలని డ్యాకుమెంట్ రైటర్లు, దళారుల అవతారం ఎత్తి, ముక్కుపిండి మామూళ్లు వసూళ్లు చేయడం అనువాయితిగా మార్చుకున్నారని తెలిసింది. పాకాల సబ్ రిజిస్ట్రేర్ కార్యాలయం ముందు భాగంలోని సుమారు 20 మంది డ్యాకు మెంట్ రైటర్లు ఉంటారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డ్యాకు మెంట్ రైటర్లు దే పెత్తనం చాలాయిస్తునట్లు పలువురు విమర్శిస్తున్నారు. సబ్ రిజిస్ట్రార్ నుంచి డేటా ఎంట్రీ వరకు మమ్ముళ్ళు ఇవ్వాలని డిమెండ్ చేస్తున్నట్లు అనేక ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ముందు ఉన్న ప్రవేటు డ్యాకు మెంట్ రైటర్లు కు అడిగినంత మామూళ్ళు ఎవ్వలేదంటే ఏదోఒక కొర్రీ పెట్టి చూపి అదనంగా నగదు గుంజుతున్నట్లు సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మిగతా 2లో

### పేదోడి ఆకలి తీర్చడానికే

## అన్నా క్యాంటీన్

- ఆకలి అనే పదం వినబడకూడదనే చంద్రబాబు అన్నా క్యాంటీన్లు పెట్టారు
- పేదవాళ్ల ఆకలి తీర్చేందుకు నాడు ఎన్టీఆర్ రూ.2కే కేజీ బియ్యం ఇచ్చారు
- జగన్ సర్కార్ ఎన్ని ఇబ్బందులు పెట్టినా టీడీపీ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్లు
- అన్నా క్యాంటీన్లు నిలిపేసి పేదవాడి పొట్ట కొట్టిన జగన్ సర్కార్
- కుప్పంలో అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవంలో భువనమ్మ వ్యాఖ్య





అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌లో ఆకలి అనే పదం వినబడకూడదనే మహోన్నత లక్ష్యంతో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు 2018లో అన్నా క్యాంటీన్లను ప్రారంభించారని చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. కుప్పం నియోజకవర్గంలో నిజం గెలవాలి పర్యటన సందర్భంగా గుడిపల్లి గ్రామంలో అన్నా క్యాంటీన్ ను మంగళవారం నాడు భువనమ్మ ప్రారంభించారు.

గుడిపల్లి, మేజర్‌న్యూస్

4లో..

### అసాంఘిక కార్యకలాపాలపై

## ఉక్కు పాదం : ఎస్ పి మలిక గర్గ్



2లో..

## శెట్టిపల్లి పంచాయతి అత్యవసర సమావేశంలో వార్డు మెంబర్లు గరం గరం



4లో..

## మెకానిక్స్ సంక్షేమమే అసోసియేషన్ లక్ష్యం



3లో..

### చిత్తూరు రాజకీయాలకు కేంద్రబిందువుగా

## సి.కె.బాబు



ఎన్నికల్లో ఆయన దారి ఎటు స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలుస్తారా

చిత్తూరు రాజకీయాలకు చిత్తూరు మాజీ శాసనసభ్యుడు సీకే బాబు కేంద్ర బిందువుగా మారుతున్నారు. ఆయనను పలు రాజకీయ పార్టీలు నాయకులు వరుసగా కలుస్తున్నారు. తమ పార్టీలో చేరాల్సిందిగా సీకే బాబును సాదరంగా ఆహ్వానిస్తున్నారు. సముచిత స్థానం ఇచ్చి గౌరవిస్తామని హామీ ఇస్తున్నారు. అయితే సీకే బాబు మాత్రం గుంబనంగా ఉంటున్నారు. ఎవరు వెళ్ళినా, సాదరంగా ఆహ్వానించి వారితో మాట్లాడుతున్నారు. తన నిర్ణయం మాత్రం తర్వాత తెలియజేస్తానని అంటున్నారు. ఆయన మనసులో ఏమున్నది ఎవరికి తెలియడం లేదు. ఆయన ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతారా అని ప్రజలు ఆసక్తిగా గమనిస్తున్నారు.

2లో..

(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)

### ముఖ్యమంత్రి పర్యటనకు

## అధికారులు సమిష్టిగా కృషి చేయాలి

### మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**శాంతిపురం, మేజర్‌న్యూస్ :** ఈ నెల 26 న రాష్ట్ర ముఖ్యమంత్రి కుప్పం నియోజక వర్గం శాంతి పురం మండల పర్యటన ను ప్రతిష్టాత్మకం గా తీసుకుని అధికారులు విధులు నిర్వహించాలని రాష్ట్ర అటవీ భూగర్భ, విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శాంతి పురం పర్యటన విజయవంతం చేసేందుకు అధికారులు సమిష్టిగా బాధ్యతతో పనిచేయాలని సూచించారు. మంగళ వారం రాష్ట్ర ముఖ్య మంత్రి పర్యటన నిమిత్తం ముందస్తు ఏర్పాట్లు పై శాంతి పురం మండల పరిధిలోని ఎస్ ఎల్ వి కళ్యాణ మంటపంలో రాష్ట్ర విద్యుత్,అటవీ, పర్యావరణ మరియు శాస్త్ర సాంకేతిక శాఖామాత్యులు డా.పెద్దిరెడ్డి రామ చంద్రా రెడ్డి,చిత్తూరు ఎం పి ఎన్. రెడ్డప్ప,జెడ్ పి చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు,జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్,ఎస్.పి జాషువా,రాష్ట్ర ముఖ్య మంత్రి పర్యటనల సలహాదారులు తలశీల రఘురాం,ఎమ్మెల్సీ భరత్‌లతో కలసి సమీక్ష నిర్వ హించారు.

2లో..

## పేదింటి ఆడ పిల్లలకు పెళ్లి కానుక పంపిణీ

### కలెక్టర్‌చే వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా చెక్కుల అందజేత



చెక్కును అందచేస్తున్న కలెక్టర్

**శాంతిపురం, మేజర్‌న్యూస్**

2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 10,132 జంటలకు వైఎస్సార్ కళ్యాణమస్తు", "వైఎస్సార్ షాదీ తోఫా" క్రింద రూ. 78.53 కోట్ల ఆర్థిక సాయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంగళవారం సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి బటన్ నొక్కి ప్రారంభించారు.

4లో..

# అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం : ఎస్పి మలిక గర్గ్



**(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)**...తిరుపతి జిల్లా ఎస్పీగా బాధ్యతలు తీసుకున్న మొదటి వారం లోనే క్షేత్రస్థాయిలో పరిశీలించి, స్థితిగతులను తెలుసుకోవడానికి నడుం బిగించారు. ఈ నేపథ్యంలో తిరుపతి పోలీస్ సబ్ డివిజన్ తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, వివిధ గదులు, ఎస్హెచ్ఓ, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. అనంతరం జనరల్ డైరీ, కేసు డైరీ, కోర్టు క్యాలెండర్ వంటి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తిరుపతి నగరం నడిబొడ్డున తిరుపతి తూర్పు పోలీస్ స్టేషన్ పరిధి విస్తరించి నగరానికి ఆయువుపట్టు లాగా ఉన్నదని, ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ లు నెలకొని వాటికి అనుబంధంగా విష్ణు నివాసం, శ్రీనివాసం మాధవం వంటి యాత్రికుల వసతి సముదాయాలు ఏర్పాటై ఉన్నాయి. ఇటువంటి యాత్రికుల రద్దీ ప్రదేశాల యందు పిక్ పాకెటర్లు, పిల్లలను అపహరించే వారు తమ చేతివాటం చూపించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా గట్టి నిఘా పెట్టాలి. కాబట్టి ఈ ప్రాంతాలలో విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్ చేస్తూ, ఎన్ఫోర్స్మెంట్ విధులను సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత మనదేనన్నారు.రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ చుట్టుప్రక్కల ఏర్పడి ఉన్న లాడ్జిల లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తూ పాత నేరస్తులు, అనుమానితులు, చేసిన నేరం నుండి తప్పించుకునే ముద్దాయిలు కదలికలపై గట్టి నిఘా ఏర్పాటు చేసి శాంతిభద్రతల ను కాపాడాలన్నారు.గోవిందరాజస్వామి దేవాలయం, తాతయ్యగుంట గంగమ్మ దేవాలయాలకు నిత్యం భక్తుల తాకిడి ఉంటుంది. ఆ మార్గాలలో నగర ప్రజలకు, యాత్రికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ ను క్రమబద్ధీకరణ చేయాలి. అదే సమయంలో యాత్రికులతో మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు.మారుతున్న కాలానుగుణంగా నేరస్తులు కూడా తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తూ యాత్రికుల ముసుగులో గంజాయి, మత్తు పదార్థాల ను కలిగి ఉండి నగరానికి, నగరం మీదుగా ఇతర ప్రాంతాలకు అక్రమ రవాణా చేస్తున్నారు కాబట్టి నిరంతరం రైల్వే స్టేషన్ బస్ స్టేషన్ చుట్టుపక్కల గస్తీ కాస్తు అనుమానితులను అక్కడికక్కడే అదుపులోకి తీసుకొని విస్తృతంగా తనిఖీలు చేపట్టి అక్రమ రవాణాను అరికట్టాలన్నారు.పోలీస్ స్టేషన్ కు అందే ఫిర్యాదులను నిష్పక్షపాతంగా నిజాయితీగా విచారించి, ఇరుపక్షాల సమక్షంలో ప్రారంభంలోనే పరిష్కరించి గ్రూపు తగాదాలు ఏర్పడకుండా చూడాలన్నారు. ఫిర్యాదుల విషయంలో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీస్ అధికారులను హెచ్చరించారు.రాబోయే సార్వత్రిక ఎన్నికల ప్రక్రియపై ఆరాధిసి పెండింగ్లో ఉన్న బైండోవర్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎన్నికల సంబంధిత ఫిర్యాదులను స్వీకరించి మొదటి ప్రాధాన్యతగా చట్ట ప్రకారం విచారించాలి అవసరమైతే కేసులను నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేయాలని ఆదేశించారు.శాంతి భద్రతల పరిరక్షణకు రేయింబవళ్లు గస్తీని ముమ్మరం చేయాలని అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా బ్లూ కోల్ట్స్ రక్షక వాహనాలతో నిరంతర గస్తీ నిర్వహించేటట్లు అదనంగా నైట్ బీట్ వ్యవస్థను బలోపేతం చేస్తూ వారిని తరచుగా అప్రమత్తం చేయాలని, డయల్ 100, దిశ ఎస్ ఓ ఎస్ ఫిర్యాదులు పట్ల తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని విధుల పట్ల అంకితభావంగా ఉంటూ ప్రజలకు ఎల్లప్పుడూ జవాబుదారీగా ఉండాలన్నారు.

మొదటిపేజీతరువాయి....

## కాసులు ఇస్తే కానీదేముంది!!

ప్రభుత్వ నిబంధనల మేరకు పట్టా భూమి, ప్లాట్లు ను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టేషన్ చేయాలంటేలి 1. కొనుగోలు దారు,విక్రేత, ఐ డి గుర్తింపు రుజువులు,2.కొనుగోలుదారు,విక్రేత సాక్షుల చిరునామా రుజువు లు, 3. కొనుగోలు దారు,విక్రేత యొక్క పాన్ కార్డులు, 4. కొనుగోలు ,విక్రేత సాక్షుల ఛాయా చిత్రాలు, 5 తల్లి దస్తా వేజు, లేదా మాతృ పత్రం, 6.అమ్మక ఒప్పందం,7.అమ్మకపు దస్తావేజు,8. ఖాటా సర్టిఫికెట్,9.తాజా పన్ను రశీదులు ఎన్క బరెన్స్ సర్టిఫికెట్ 10 ఒకవేళ భూమి పై రైతు అప్పు ఉన్నట్లు అయితే సంభందించిన బ్యాంకు నుంచి ఎన్. ఓ.సి సర్టిఫికేట్,11. అవసరమైన విలువ యొక్క స్టాంప్ పేపర్,స్టాంప్ డ్యూటీ చెల్లింపు రశీ దు,12. ఇప్పటి కే ఆన్ లైన్ చలనలను ఉపయోగించి చెల్లించినట్లుయితే రిజి స్టేషన్ చార్జీ చెల్లింపు రశీదు 13. టి.డి ఎస్ చెల్లింపు రశీదు వంటి వి త ప్పనిసరిగా ఉండాలి. అయితే పాకాల సబ్ రిజిస్ట్రార్ కార్యలయంలో విధు లు నిర్వహించే సబ్ రిజిస్ట్రార్ , ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పైన తెలిపిన రికార్డులలో ఏ రికార్డు లేకపోయినా రిమార్కులు చూపి అదనంగా నగదు వసూళ్ళు చేయడం ఉన్నతాధికారులు కు దేవుడు ఇచ్చిన వరంగా మార్చుకున్నారని తెలిసింది. రిజిస్ట్రేషన్ కు అదనపు నగదు చెల్లిస్తే అవస రమైన డ్యాకుమెంట్లు లేకపోయినా ఏదో ఒక ప్రతిన్యాయము చూపి భూ మి రిజిస్ట్రేషన్ చేస్తునట్లు ఆరోపణలున్నాయి. సబ్ రిజిస్ట్రార్ కార్యాల యంలో ప్రవేటు వ్యక్తులైన డ్యాకు మెంట్ రైటర్లు దే హవా నడుస్తుందని తెలిసింది. పాకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయములో విధులు నిర్వహించే సబ్ రిజిస్టర్ అధికారి ప్రవేటు వ్యక్తులైన డ్యాకు మెంట్ రైటర్లును దళారుల గా ఏర్పాటు చేసుకొని నగదు భారీగా వసూళ్లు చేస్తునట్లు పలువురు కొనుగోలు, విక్రేయత దార్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రోజు భూములు,ప్లాట్లు రిజిస్టేషన్ లద్వారా అక్రమంగా సంపాదించిన అక్రమ సంపాదన తో తిరుపతి,కర్ణాటక,తెలంగాణా వంటి పొరుగు రాష్ట్రాలలో కోట్లు రూపాయాలు విలువచేసే అక్రమ ఆస్తులు బినామీ పేర్లతో సంపాదించిన ట్లు తెలుస్తోంది. పాకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రతి రోజు జరుగుతున్న అవినీతి అక్రమ నగదు వసూళ్ళు పై అవినీతి నిరోధక శాఖ కు , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రఆదాయపు పన్ను శాఖ కమిషనర్ ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రిజిస్ట్రేషన్ స్టాంపులు శాఖా,మంత్రి, కమిషనర్ లకు లిఖిత పూర్వకంగా పిర్యాదు చేస్తునట్లు కొందరు భూమి కొనుగోలు,విక్రేయా దార్లు మేజర్ న్యూస్ కు తెలిపారు.

**రిజిస్ట్రేషన్ కోసం వచ్చే రైతులు నుంచి అక్రమ వసూళ్లు** ...ప్రవేటు డ్యాకుమెంట్లు రైటర్లు మామూళ్లు వసూళ్లు చేయడం ఇక్కడ మామూలేనని,నాపేరుతో కూడా ప్రవేటు డ్యాకు మెంట్లు రైటర్లు వసూళ్ళు చేస్తున్నారు. ఆడిగితే నాపై పై అధికారులకు పిర్యాదు చేస్తున్నారు. అని పాకాల సబ్ రిజిస్ట్రార్ వివరణ ఇచ్చారు. ఏది ఏమైనా ప్రజలకు ఇక్కడ అవినీతి ఇబ్బందికరంగా మారిందని ఉన్నతంగా ఉన్నతాధికారులు, దర్యాప్తు సంస్థలు నిలబెట్టి అక్రమార్కుల ఆట కట్టించాలని పలువురు వేడుకుంటున్నారు.

# అభివృద్దే మా లక్ష్యం

## చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

**తిరుచానూరు(మేజర్ న్యూస్):** కులం, మతం, పార్టీతో పని లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి మంచి పథకాలను అందజేయడమే మన ప్రభుత్వ లక్ష్యమని చంద్రగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మోహిత్ రెడ్డి స్పష్టం చేశారు.తిరుపతి రూరల్ మండలం పద్మావతిపురం , శ్రీనివాసపురం పంచాయతీలో 'వై ఏ పీ నీడ్స్ జగన్' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చంద్రగిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విచ్చేశారు.ముందుగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి బాణసంచా పేల్చి, పూల వర్షం నడుమ మహిళలు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు.ఆ తరువాత పార్టీ జెండా ఆవిష్కరణ చేసి పార్టీ శ్రేణుల్లో ఆత్మ విశ్వాసాన్ని నింపారు.ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ ఇంటింటికీ సంక్షేమ పథకాలను అందించి ఆసరాగా నిలుస్తున్న సీఎం జగన్ ప్రజల కష్ట సుఖాల్లో అండగా నిలుస్తున్నారు అని తెలియజేశారు. చంద్రగిరి నియోజకవర్గంలో ప్రజాహితం కోసం ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అనునిత్యం పాటుపడుతున్నారని స్పష్టం చేశారు. మోహిత్ రెడ్డి ప్రసంగంతో ఫుల్ జోష్లో ఉన్న వైసిపి శ్రేణులు గజమాలలతో, శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా వైయస్సార్ ఆసర నాలుగో విడత మెగా చెక్కును విడుదల చేయగ డ్వాక్రా మహిళలు ఆనందం వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో వైసీపీ ముఖ్య నాయకులు గణపతి నాయుడు, సర్పంచ్ ఈగ పద్మావతి, ఉప సర్పంచ్ సునీల్ చౌదరి, ఇన్చార్జి ఎంపీపీ యశోద, వార్డు మెంబర్లు సురేష్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చిత్తూరు రాజకీయాలకు కేంద్రబిందువుగా సి కె బాబు

ఆయన నిర్ణయం కోసం పలు పార్టీల నేతలు కూడా ఆతృతగా ఎదురుచూస్తున్నారు.చిత్తూరు రాజకీయాలలో సీకే బాబు ఒక సూపర్ స్టార్. ఒక తిరుగులేని నేత. ఒక నాడు చిత్తూరు కింగ్ గా చలామణి అయ్యారు. అభిమానులందరూ చిత్తూరు టైగర్ గా పిలుచుకుంటారు. ఒకనాడు సి కె బాబు అంటే చిత్తూరు, చిత్తూరు అంటే సీకే బాబు. చిత్తూరు జిల్లా రాజకీయ రంగంలో చక్రము తిప్పిన ధీరుడు సి కె బాబు. చిత్తూరు మాత్రమే కాకుండా వేపంజేరి, చంద్రగిరి, పలమనేరు నియోజకవర్గం ఆయన ప్రాభల్యం ఉంది. ఆయనకు అనుచరుగణం ఉంది. ఆయన రాజకీయాలలో లేకున్నా, చెరగని ప్రభ సీకే బాబుది. ఇప్పటికీ ఆయనకు పలు నియోజకవ ర్గాల లో అభిమానులు, అనుచరులు, కార్యకర్తలు ఉన్నారు. సీకే బాబు వస్తున్నారంటే ఆయనను చూడడానికి ఒక సినిమా స్టార్ లాగా జనం ఎగబడతారు. ఆయనతో కరచాలనం చేయడానికి, ఫోటోలు దిగడానికి పోటీలు పడతారు. ఆయన దృష్టిలో పడడానికి శ్రమిస్తారు. పీకే బాబు రాజకీయాల్లో ఉన్న లేకున్నా ఒక క్రేజీ నాయకుడు.చిత్తూరు కౌన్సిలర్ గా సీకే బాబు తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. మున్సిపల్ ఉపాధ్యక్షుడుగా ఉంటూ తనకంటూ ఒక వర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. నియోజకవర్గంలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి రికార్డు సృష్టించారు. చిత్తూరులో ఈ రికార్డు ఏ నాయకుడికి లేదు. 1989 ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా రంగంలోకి దిగారు. కాంగ్రెస్ తరపున గోపీనాథ్, టిడిపి తరపున హరి ప్రసాద్ లను ఓడించి ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా గెలుపొందారు, 1994, 1999 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టిడిపి అభ్యర్థి ఏఎస్ మనోహర్ మీద విజయం సాధించారు. 2004 ఎన్నికలలో ఏఎస్ మనోహర్ చేత ఓటమిపాలయ్యారు. తిరిగి 2009 ఎన్నికలలో ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థి జంగాలపల్లి శ్రీనివాసులు, టిడిపి అభ్యర్థి బాలాజీ నాయుడు మీద విజయం సాధించారు. నెల రోజుల క్రితం భారత చైతన్య యువజన పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ చిత్తూరులో సి కే బాబుని కలిశారు. దాదాపు గంట సేపు మంతనాలు జరిపారు. తన పార్టీలో చేరాల్సిందిగా సాదరంగా ఆహ్వానించారు. వారం రోజుల కిందట తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి కూడా సీకే బాబుతో ఏకాంతంగా సమావేశమయ్యారు. వర్తమాన రాజకీయాల గురించి చర్చించారు. అయితే వారిద్దరూ ఏం మాట్లాడుకున్నది బయటికి పొక్కలేదు. అయితే రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంలో పార్టీ తరపున క్రియాశీలకంగా వ్యవహరించాల్సిందిగా కోరినట్లు తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశం ప్రకారం ఆయన రాంగోపాల్ రెడ్డి సీకే బాబుని కలిసినట్టు సమాచారం. ఆదివారం కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నేతలు పీకే బాబు కలిశారు. ఆయనను కలిసిన వారిలో చిత్తూరు పార్లమెంట్ ఎలక్షన్ కో-ఆర్డినేటర్ దొడ్డ రెడ్డి రాంభూపాల్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పోటుగారి భాస్కర్ ఉన్నారు. అలాగే మరి కొంతమంది ప్రతినిధి బృందం ఆయనతో సమాలోచనలు జరిపారు. సీకే బాబును సాదరంగా మాతృ సంస్థలోకి ఆహ్వానించారు. ఆయన పార్టీలో చేరితే సముచిత గౌరవం ఉంటుందని, తామందరూ ఆయన ఆధ్వర్యంలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కూడా త్వరలోనే సీకే బాబుతో చర్చించనున్నట్లు తెలిసింది. అలాగే భారతీయ జనతా పార్టీకి చెందిన ఒక ప్రతినిధి బృందం చిట్టిబాబు ఆధ్వర్యంలో సీకే బాబును ఆయన స్వగృహంలో కలిశారు. గతంలో సీకే బాబు బిజెపిలో చేరి, మళ్లీ తెలుగుదేశం పార్టీలో చేరారు. కావున రానున్న ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేసే విషయాన్ని పరిశీలించాలని కోరారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలిగా పురందేశ్వరి ఉన్న కారణంగా సికే బాబుకు అనుకూలంగా ఉంటారని తెలిపారు. మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఎన్నికలలో పొత్తు ఉంటే చిత్తూరు అసెంబ్లీ నుంచి సునాయాసంగా గెలిచే అవకాశం ఉందని వివరించారు. గతంలో పరందేశ్వరి ఆధ్వర్యంలోని సి కె బాబు అమిత్ షా సమక్షంలో బిజెపిలో చేరారు. అనంతరం కొద్దిరోజులకే బిజెపికి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయన తెలుగుదేశం పార్టీలో చేరిన నియోజకవర్గ ఇన్చార్జి గా ప్రకటించకపోవడంతో క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. రానున్న ఎన్నికల దృష్టి సీకే బాబు మళ్లీ రాజకీయ అరంగ్రేటం చేయాలని భావిస్తున్నారు. ఏ పార్టీ అయితే తనకు భవిష్యత్తు ఉంటుందోనని ఆలోచిస్తున్నారు. ఏ పార్టీలో చేరాలన్న విషయమై ఆచితూచి అడుగులు వేస్తున్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలి



ఈ సందర్భంగా మంత్రి డా.పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి కుప్పం నియోజక వర్గం శాంతి పురం పర్యటన సందర్భంగా అధికారులు బాధ్యతతో పనిచేసి విజయవంతం చేయాలని సూచించారు.జిల్లా ఉన్నతాధికారుల సూచనలను తప్పక పాటించాలనన్నారు. కుప్పంకు కృష్ణా జలాలను హంద్రీ నీవా కాలువ ద్వారా నీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని, పనులు పూర్తి చేస్తున్నామని, ముఖ్య మంత్రి చేతుల మీదుగా రామ కుప్పం రాజ్ పేట వద్ద హంద్రీ నీవా కాలువ వద్ద కానీ శాంతి పురం మండలం గుండి శెట్టి పల్లి వద్ద కానీ పూజ చేయించి ప్రారంభించడం జరుగు తుందని అన్నారు. పరమసముద్రం వద్ద చెరువులకు నీరు అందించేందుకు మరియు 55 చెరువులకు నీరు అందించేందుకు గేట్లు పెట్టి తూములు ఏర్పాటు చేయడం లైనింగ్ చేయడం జరిగిందని తద్వారా నీరు రావడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ మాట్లాడుతూ ఈనెల 26న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శాంతిపురం పర్యటనను అధికారులందరూ సమష్టిగా పని చేసి విజయ వంతం చేయాలన్నారు. ఈ సమావేశానికి ముందుగా శాంతిపురం మండలం గుండు శెట్టిపల్లి వద్ద బహిరంగ సభ,రామ కుప్పం మండలం రాజ్ పేట వద్ద హంద్రీ నీవా కాలువను, హెలిప్యాడ్, పార్కింగ్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. ఈ సమీక్షలో డి ఆర్ ఓ బి.పుల్లయ్య, డ్వామా పిడి రాజశేఖర్, పాల ఏకీరి, వన్నియ కుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్లు కుమార రాజా, వనిత, ఐసిడిఎస్ జోనల్ ఛైర్మన్ శైలజా రెడ్డి,హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఎస్ ఈ రాజ గోపాల్, రెస్కో చైర్మన్ సెంథిల్ కుమార్, కుప్పం మునిసిపల్ చైర్మన్ డా.సుధీర్, డి ఆర్ డి ఏ, హౌసింగ్ పిడిలు తులసి, పద్మనాభం, ఏ పి ఎస్ పి డి సి ఎల్, ఆర్, ఆర్ అండ్ బి ఎస్ ఈలు కృష్ణా రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, ఊమా మహేశ్వర రెడ్డి, జెడ్ పి సి ఈ ఓ ప్రభాకర రెడ్డి, వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు మురళీ కృష్ణ, మధుసూధన్ రెడ్డి, డిటిసి నిరంజన్ రెడ్డి, సమగ్ర శిక్ష ఎపిసి వెంకటరమణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### పదవీ విరమణ పొందిన
## ఉపాధ్యాయునికి సన్మానం



ఉపాధ్యాయున్ని సన్మానిస్తున్న దృశ్యం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్ :**కార్వేటి నగరం మండలం కత్తెరపల్లి పంచాయతీలో ఉన్న కత్తెరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేసిన పదవీ విరమణ పొందిన సుదర్శన రాజుకు కార్వేటినగరం ఎస్ఆర్ పురం, పాలసముద్రం, మండలాల్లో పని చేస్తున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు అందరూ కలిసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 40 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిని పూర్తి చేయడమనేది ఎంతో గొప్ప అని, అతని సేవలను కొనియాడారు. డిసిఇబి సెక్రెటరీ ప్రధా నోపాధ్యాయులు హేమా రెడ్డి వాసు దేవ రెడ్డి, వేణుగోపాల్, భీమా రావు శ్రీనివాసులు వివిధ మండలాలు చెందిన ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## జిల్లా రైతు కార్యదర్శిగా మురళీకృష్ణ రెడ్డి



మురళీకృష్ణరెడ్డి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్ :**కార్వేటి నగరం మండలం ముక్కరవానిపల్లి పంచాయతీ చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు మురళీకృష్ణారెడ్డిని చిత్తూరు జిల్లా రైతు విభాగ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ఆదే శాల మేరకు లిచిత్తూరు జిల్లా రైతు విభాగ కార్య దర్శిగా (సెక్రటరీ) ఎన్నుకోబడినది.. కార్వేటి నగ రం మండలం ముక్కరవాణి పంచాయతీ చెందిన వైఎస్ఆర్ సీపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపి రా నున్న ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ గెలుపు తమవంతు కృషి చేస్తామన్నారు.

## అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటినగరం మేజ ర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం అమ్మాయికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు . మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుం కుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం ని ర్వహించారు. భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.

# మెకానిక్స్ సంక్షేమమే అసోసియేషన్ లక్ష్యం

### టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆవులు మునిరెడ్డి స్పష్టం



బ్రోచర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**టూ వీలర్స్ మెకానిక్ పూర్తితో కుటుంబాలను పోషిస్తున్న మెకానిక్స్ కార్మికుల సంక్షేమం కోసం అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందని తిరుపతి టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆవులు మునిరెడ్డి స్పష్టం చేశారు. అసోసియేషన్ నెలవారి సమావేశం మంగళవారం గాంధీభవన్ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా మెకానిక్ కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వాహనాల రిపేరుతో నింతరం శ్రమిస్తూ జీవనం సాగిస్తున్న కార్మికుల అభ్యున్నత కోసం అందరి ఐక్యతతో ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. అప్పటినుంచి సంఘ సభ్యులు నాయకుల సమన్వయంతో మెకానిక్ కార్మికుల మెకానిక్ కార్మికుల అభ్యున్నతికి ముందడుగు వేస్తున్నామన్నారు. ఎక్కడ ఏ కార్మికుడు కుటుంబానికి సమస్య వచ్చిన తామున్నా మంటూ చేయూతనిస్తూ ఆదరిస్తున్నామని తెలిపారు. కార్మికులందరూ సమైక్యతతో యూనియన్ బలోపేతంతో పాటు మెకానికుల కుటుంబాల అభ్యున్నతకు సహకారం అందించాలని కోరారు. మెకానిక్స్ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని టాటా ఇన్సూరెన్స్ కంపెనీతో సంప్రదించి ప్రతి కార్మికుడు 390 రూపాయలు చెల్లించి అనంతరం వారికి ఐదు లక్షల ప్రమాద బీమా పొందేల సౌకర్యం కల్పిస్తున్నామని, దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం వాల్వో లైన్ ఇంజిన్ ఆయిల్స్ అధినేత తులసి రామిరెడ్డి సుమారు 200 క్యాలండర్లను ఆవిష్కరించి పంపిణీ చేశారు. అలాగే కాప్సోల్ ఆయిల్స్ డీలర్ శశికాంత్ శెట్టి అసోసియేషన్ కు 15 వేల రూపాయలు అందజేశారు. అసోసియేషన్ చేయూతనందించిన వోల్వొలైన్ ఇంజిన్ ఆయిల్స్, కాప్సోల్ ఇంజన్ ఆయిల్స్ ప్రతినిధులకు అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల ప్రమాదానికి గురైన భాకరాపేటకు చెందిన మెకానిక్ లక్ష్మీనారాయణ వైద్య చికిత్స కోసం 10వేల, కొర్లగుంటకు చెందిన మెకానిక్ తేజ రెడ్డి అత్యవసర అపెండెక్స్ ఆపరేషన్ కోసం 10 వెలు రూపాయలు అసోసియేషన్ నేతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మల్లేశ్వరన్, ఉపాధ్యక్షులు ప్రభు, కార్యదర్శి జలంధర్, సహాయ కార్యదర్శి గురవాచారి, కోశాధికారి బాబు సభ్యులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి పేరిట నిరుపేదల
## స్థలంలో కాంపౌండ్ వాల్ నిర్మాణం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్ :**కార్వేటి నగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్న దళితుల కుటుంబాలు నివసిస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే నివసిస్తున్న ప్రదేశంలో డిగ్రీ కళాశాల ప్రహరీ గోడ నిర్మిస్తున్నారు, మధ్యలో నిర్మాణ చేపట్టడం వల్ల దారి లేకుండా ఇబ్బంది పడతారని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ జనసేన నియోజకవర్గ బాధ్యులు పొన్న యుగంధర్ బాధ్యతలు తక్షణమే నిలిపియాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు న్యాయం చేయాలని మనవిగడప గడప కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి కళాశాలకు ఆనుకొని ఉన్న బాత్రూం పక్కనే కాంపౌండ్ వాల్ నిర్మించాలని అధికారులకు ఆదేశం. స్థానిక వైసీపీ నాయకులు ఆయన ఆజ్ఞను బేకాతరు చేసి నిరుపేదలకు అన్యాయం చేస్తున్న వైనం, జనసేన పార్టీ దీన్ని తీవ్రంగా ఖండిస్తోంది. నిరుపేదలకు న్యాయం జరిగేంతవరకు ప్రజల పక్షాన పోరాటానికి సిద్ధం కళాశాల అభివృద్ధికి మేము ఆటంకం కాదు. దళి తు లు జనసేన నాయకులు పాల్గొన్నా రు.



వివరాలను వెల్లడిస్తున్న బాధితులు

## గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరం వెలసిన గ్రామ దేవత మంగళవారం ఉదయం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద పొంగలు పెట్టి నైవేద్యం సమర్పించారు, ఆలయం వద్ద రాహుకాలం పూజలు దీపారాధన కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

## మంత్రి పెద్దిరెడ్డికి ఘన స్వాగతం



మంత్రి పెద్దిరెడ్డికి స్వాగతం పలుకుతునున్న ఎంపీ గురుమూర్తి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**అటవీ, భూగర్భ విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఘన స్వాగతం లభించింది. మంగళవారం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న మంత్రి పెద్దిరెడ్డికి ఎంపీ గురుమూర్తి, సత్యవేడు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నుకతోట రాజేష్, రాయలసీమ విద్యాసంస్థల అధినేత ఆనందరెడ్డి, జెన్ అకాడమి ఉపాధ్యక్షులు భానుప్రకాష్ రెడ్డి, యస్.వి.యు మాజీ ఇసి మెంబర్ మళ్ళరపు మధులు పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. సత్యవేడు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నుకతోట రాజేష్ పుట్టినరోజు సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభ్భాంక్షలు తెలియజేశారు.

## నేడు పుంగనూరుకు రానున్న నారా భువనేశ్వరి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:**పుంగనూరు మండలం చెలిమిగడ్డకు నేడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి చంద్రబాబు నాయుడు ని అరెస్టు చేసిన సమయంలో బాధను తట్టుకోలేక గుండెపోటుతో మరణించిన కుటుంబాలను పరామర్శిం చనున్నారు. చెలిమి గడ్డలో ఏర్పాట్లను టిడిపి ఇన్చార్జి చల్లా బాబు పరిశీలించారు. నేడు జరగబోవు న్యాయం గెలవాలి కార్యక్రమానికి అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## అంగన్వాడీ కార్యకర్త పండ్లు పంపిణీ



పండ్లను అందచేస్తున్న ఈశ్వర్

**కార్వేటినగరం, మేజర్ న్యూస్ :** కార్వేటినగరంమాజీ సర్పంచ్ ప్రస్తుత చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధిచిత్తూరు జిల్లా మాజీ డి ఎల్ డిప చైర్మన్ తిరుమల నాథ్ సతీమణి వసంతమ్మ అనారోగ్యంతో తీవ్ర అస్వస్థతకుగురైనారు, గత నెల రోజులుగా హాస్పిటల్ చికిత్స నిర్వహించుకుని ఇంటికి వచ్చిన ఆమెను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధికార ప్రతినిధి ఈశ్వర్ నేత పరామర్శించి పండ్లు పంపిణీ చేశారు.

## వివాహిత అనుమానస్పద మృతి



**పుంగనూరు,మేజర్‌న్యూస్ :**పుంగనూరు మండలం నల్లగుట్ట పల్లి తండా సమీప క్వారీలో మాధవి అనే వివాహిత అనుమా నస్పద స్థితిలో మృతి చెందింది. వివరా ల్లోకెళ్తే స్థానిక సర్పంచ్ శ్రీనివాసులు నాయక్ భార్యగా గుర్తించారు. స్థానికుల కథనం మేరకు తన భర్త శ్రీనివాసులు నాయక్ రెండో పెళ్లి చేసుకుంటాడని గత రాత్రి భార్యా,భర్తల మధ్య గొడవలు జరిగాయని స్థానికులు చెబుతున్నారు. పోలీసులకు సమాచారం అందడంతో సంఘటన స్థలానికి చేరుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమి త్తం పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కేశవరెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 24న శ్రీసత్యనారాయణ స్వామి ఉచిత సామూహిక వ్రతాలు



సమావేశంలో మాట్లాడుతున్న దిండికుర్తి నరసింహులు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**మాఘమాసం పౌర్ణమినీ పురస్కరించుకుని ఈనెల 24వ తేదీన కొత్త వీధిలోని శ్రీకన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రీసత్యనా రాయణ స్వామి వారి ఉచిత సామూహిక చేపడుతున్నట్లు శ్రీవారి సేవకులు అసోసియేషన్ కార్యదర్శి, కన్యకా పంమేశ్వరి ఆలయ పాలకమండలి కార్యదర్శి దిండికుర్తి నరసింహులు తెలిపారు. మంగళవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ పాలకమండలి, శ్రీవారి సేవకులు అసోసియేషన్, ఆర్యవైశ్య సంఘం సంయుక్త ఆధ్వర్యంలో అత్యంత వేడుకగా సామూహిక వ్రత పూజలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ వ్రత పూజలో పాల్గొన్న భక్తులకు అన్నవరం స్వామివారి రాగిమాడా గవంచ, స్వామివారికి నివేదించే ప్రసాదం అందజేయనున్నట్లు చెప్పారు. 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం సహకారంతో అన్నవరం క్షేత్రం నుంచి విచ్చేసి వేద పండితులు ఆధ్వర్యంలో ఈ సామూహిక వ్రత పూజలు శాస్త్రోత్వంగా నిర్వహిస్తామన్నారు. ఇందులో పాల్గొనదలచిన వాళ్లు తప్పనిసరిగా ముందుగానే తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. తక్కువ మందికి అవకాశం ఉన్న నేపథ్యంలో హాజరయ్యే భక్తులు ముందు రోజు శుక్రవారం మధ్యాహ్నం లోపు 9494785500, 9394707487, 8639006070 నంబర్లను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ అవకాశాన్ని భక్తులందరూ సద్వినియోగం చేసుకొని శ్రీఅన్నవరం సత్యనారాయణ స్వామి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి సేవకులు అసోసియేషన్ ప్రతినిధులు శ్రీధర్, హేమచందర్, సుకుమార్, మధుసూదన్, రామ్మూర్తి సురేష్ పాల్గొన్నారు

### శెట్టిపల్లి పంచాయతి అత్యవసర సమావేశంలో

# వార్డు మెంబర్లు గరం గరం





**తిరుపతి మంగళం, మేజర్‌న్యూస్** :తిరుపతి పరిధిలోని శెటి ట్టపల్లి పంచాయతిని సర్పంచ్ కార్యద ర్శులు వార్డు సభ్యులతో కలిసి పంచాయతీని కలిసికట్టుగా అభివృద్ధి పథంలో నడ పాలన్న ఆకాంక్ష ఏ కోశానా జరగడం లేదు. సోమవారం జరి గిన పంచాయతీ అత్యవసర సమా వేశంలో పంచాయతీ ని ధుల గురించి వార్డు సభ్యులు ప్రశ్నిం చుగా సర్పంచి , పంచా యతీ కార్యదర్శి సరి అయిన సమాధా నం చెప్పక, రేపు మ ంగళవారం మాట్లాడదాం రండి అని చె ప్పి, మంగళవారం కూడా వార్డు సభ్యులు పంచాయతీ సమా వేశానికి హాజరైతే, ప ంచాయతీ సర్పంచి కార్యదర్శి డుమ్మ కొ ట్టడం వెనుక పెద్ద ఎ త్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. పేరు కు మాత్రమే శెట్టిపల్లి పంచాయతీలో ఉప సర్పంచ్ వార్డు సభ్య లు. కేవలం సర్పంచ్ కార్యదర్శిలతోనే శెట్టిపల్లి పంచాయతీ పా లన నడుస్తోంది. పక్కన రణధీర్ పురం పంచాయతీకి చెందిన వార్డ్ మెంబర్ సుధాకర్ రెడ్డి శెట్టిపల్లి పంచాయతీ సర్పంచ్ కా ర్యదర్శులతో కుమ్మక్కై కోట్లాది రూపాయల నిధులతో అవసరం లేని చోట కార్పొరేషన్‌లో విలీనమైన వార్డులలో ధనికులు ఉ న్న ప్రైవేట్ అపార్ట్మెంట్ల వద్ద రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే వెంచర్ల వద్ద సిసి రోడ్లు వేసి శెట్టిపల్లి పంచాయతీ నిధులను దుర్వినియోగం చేస్తున్నారు. దీనిపై శెట్టిపల్లి పంచాయతీకి చెందిన కొంత మ ంది వార్డు సభ్యులు వ్యతిరేకించిన పట్టించుకునే నాథుడే కరు వయ్యారు. ఒకానొక దశలో ఎందుకు ఉపయోగం లేని ప్రాం తాల్లో కూడా సిసి రోడ్లు వేసి పంచాయితీ నిధులను పెద్ద ఎత్తు న దుర్వినియోగం చేశారు. రెండు మూడు కోట్లకు పైగా పను ల అలాగే శెట్టిపల్లి పంచాయతీకి కూత వేటు దూరంలో పం చాయితీ వార్డు సభ్యుల ప్రమేయం లేకుండానే అపార్ట్మెంట్ లకు 60 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు రాత్రికి రాత్రి వేస్తున్నారు. గతంలో పంచాయతీ పరిధిలోని ఓహేబిటేషన్ లో లో10 లక్షల రూపాయలతో డ్రైనేజీ సిసి రోడ్లు వేశామని చెప్పి వేయకనే బిల్లులు తీసుకున్నారు. ఉపయోగం లేని అన్న చెరువు కట్టపై 20 లక్షల రూపాయలతో ప్రైవేటు వ్యక్తులకు వెంచర్లు ఉన్న చోట రోడ్లు వేయడం ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నెన్నో మరె న్నో ఉన్నాయి. ఒకానొక దశలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుని వెంచర్ల ప్రాంతంలో లంచాల కోసం వారి ఇచ్చే కమిషన్ల కోసం శెట్టిపల్లి పంచాయతీ నిధులను దుర్వినియోగం చేస్తున్నారు. వీటన్నిటిపై మంగళవారం శెట్టిపల్లి పంచాయతీలో

**గ్రామ సభకు డుమ్మా కొట్టిన సర్పంచ్ కార్యదర్శి**

**- వార్డ్ సభ్యుల సంతకాలు లేకుండానే కోట్లాది రూపాయల నిధులు దుర్వినియోగం...**

**కార్పొరేషన్‌లో విలీనమైనటువంటి హేబి టేషన్లు, అపార్ట్మెంట్లకు పంచాయతీ నిధులతో సిసి రోడ్లు**

**వార్డు సభ్యుల ఫోర్జరీ సంతకాలతో కొన్నిచోట్ల పని చేయకుండానే చేసినట్ల నిధుల స్వాహా...**

**చేసిన పనులకి మరల బిల్లులు**

**- సభను బహిష్కరించిన వార్డు సభ్యులు**

పాలకమండలి సమావేశం జరిగింది. ఈ గ్రామ సభకు పంచాయతీ సర్పంచ్ వీరమ్మ కార్యదర్శి విజయభాస్కర్లు డుమ్మా కొట్టారు. వార్డు సభ్యుల ఫోర్జరీ సంతకాలతో వారి ప్రమేయం లేకుండానే శెట్టిపల్లి పంచాయతీ నిధులను విడుదల చేసి దుర్వినియోగం చేయడంలో పంచాయతీ పాలక సభ్యులు కొం తమంది ఆగ్రహం వ్యక్తం చేశారు. మన సంతకాలు లేకుండా మన ప్రమేయం లేకుండా శెట్టిపల్లి పంచాయతీ నిధులను సర్పంచ్ కార్యదర్శిలు విడుదల చేయడంపై వారు గుర్రుమ న్నారు. అసలు శెట్టిపల్లి పంచాయతీ అభివృద్ధి కోసం పంచా యతీ నిధులు ఖర్చు పెట్టాల్సింది పోయి కార్పొరేషన్‌లో విలీన మైన ప్రదేశాల్లో రియల్ ఎస్టేట్ వెంచర్ల దగ్గర అనవసరపు రోడ్లు ఇతర ఖర్చులు పెట్టడంపై వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఆ పంచాయతీలో దళితులు ఎక్కువగా వార్డు సభ్యు లు ఉన్న వారి హేబిటేషన్లో అభివృద్ధి జరగలేదని ఆరోపి స్తు న్నారు. ఇకపోతే పంచాయితీ అభివృద్ధి పనుల్లో అసలు పం చాయతీ సంబంధించిన ఇంజనీర్లు అధికారులు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పిఆర్ అధికారులు కానీ ఎక్కడ అభివృద్ధి పనుల ను పర్యవేక్షించిన దాఖలాలు లేవు. అంతేకాకుండా క్షేత్రస్థా యి లో వారు ఎక్కడ కనపడక పోవడంపై వార్డు సభ్యులు స్థానిక ప్రజలు వారిపై కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపైన త్వరలో కలెక్టర్‌కి ఫిర్యాదు చేయనున్నట్లు వార్డు సభ్యుల నుంచి వినిపిస్తున్న విశ్వసనీయ సమాచారం.

### అక్రమ ఇసుక రవాణాను

## అరికట్టాలని టీడీపీ వినతి



వినతి పత్రం అందచేస్తున్న దృశ్యం

**చిత్తూరుసిటీ, మేజర్‌న్యూస్:** చిత్తూరు మండల పరిధిలో అక్రమంగా తరలిస్తున్న ఇకసు రవా ణాను అరికట్టాలని మంగళవారం చిత్తూరు రూరల్ మండల టీడీపీ నాయకు చిత్తూరు త హశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైకోర్టు ని లుపుదల చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినది. కావున దీనిపై స్పందించి అధి కారులు. అక్రమ ఇసుక రవాణా అరిక ట్టా లని మండల పరిసర గ్రామస్తులు కోరారు. తెలుగుదేశం పార్టీ నాయకులు టీడీపీ కార్యాల య కార్యదర్శి మోహన్‌రాజ్, రూరల్ మండల అధ్యక్షులు శశికర్ బాబు, రూరల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజా, నాయకులు కం దస్వామి, సురేష్, రవి పాల్గొన్నారు.

## స్ట్రీట్ వెండర్స్‌కు ఉచితంగా గొడుగులు పంపిణీ



గొడుగులను పంపిణీ చేస్తున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** :వేసవి నే పథ్యంలో ఎండతో తీవ్ర ఇబ్బందులు పడు తున్న స్ట్రీట్ వెండర్స్ కు ప్రత్యేక రాయలసీమ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కూర పాటి సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచి తంగా గొడుగులు పంపిణీ చేశారు. తిరుపతి నగరంలో పుట్టపాతులపై బ్రతుకుతెరువు కో సం చెప్పులు కుట్టుకుంటున్న పేదలు, పూల అమ్మే మహిళలకు సుమారు 30 మందికి ఉ చితంగా గొడుగులు అందజేసి చేయూతని చ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మాడుతున్న ఎండలో బ్రతుకుతెరువు కో సం ఫుట్ పాతులపై చెప్పులు కుట్టుకుంటూ, పూల వ్యాపారం చేస్తున్న వారి ఇబ్బందులు చూసి గొడుగులు పంపిణీ చేశామని తెలి పారు. మరింతమంది ఇలాంటి వారికి సేవా కార్యక్రమంతో మరింత ఆదరణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక రాయలసీమ సాధన సమితి ప్రతినిధులు నాగరాజు రెడ్డి, అబ్దుల్ రఫీ, సురేష్, సుదర్శన్ పాల్గొన్నారు.

**పేదలందరికీ వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం**

వెదురుకుప్పం, మేజర్‌న్యూస్ :

పేదలందరికీ ఉచిత వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మండల గృహసారధుల కన్వీనర్ బట్టి సుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం పాత గుంటలో జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పేద ప్రజల ఆరోగ్యం కోసం లక్షలాది రూపాయలు వెచ్చించి ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ప్రజలు వైద్య సేవలను వినియోగించుకుని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో పురుషోత్తం, వైయస్సార్సీపి మండల పార్టీ

## పేదింటి ఆడ పిల్లలకు పెళ్లి కానుక పంపిణీ

ఈ నిధులు వధువుల తల్లుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రకటించారు. పేద తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించి, వారి వివాహాన్ని గౌరవ ప్రదంగా జరిపించే తమ సామాజిక బాధ్యత నిర్వర్తించేందుకు అండగా నిలుస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడపిల్లలకు "వైఎస్సార్ కళ్యాణమస్తు" ద్వారా, మైనార్టీ వర్గాల ఆడపిల్లలకు "వైఎస్సార్ షాదీ తోఫా" ద్వారా ఈ ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందజేస్తోంది. చిత్తూరు జిల్లాలో కలెక్టర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు "వైఎస్సార్ కళ్యాణమస్తు", "వైఎస్సార్ షాదీ తోఫా"కింద అక్టోబర్- డిసెంబర్, 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హు లైన 437 జంటలకు రూ. 3,55,35,000/- ఆర్థిక సాయాన్ని మంగళ వారం శాంతిపురం లోని ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో లబ్ధిదారులకు అందజేశారు. మంగళవారం ముఖ్యమంత్రి చేతుల మీదుగా విడుదలైన వైఎస్ఆర్ కళ్యాణమస్తు వైయస్సార్ షాదితోఫా వీడియో కాన్ఫరెన్స్ ను నిర్వహించారు. కుప్పం నియోజక వర్గం శాంతిపురం మండలంలోని ఎం పి డి ఓ కార్యాలయం నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చిత్తూ రుపార్లమెంట్ సభ్యులు ఎన్.రెడ్డప్ప,జెడ్పి చైర్మన్ గోవిందప్ప శ్రీనివా సులు,జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్, ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్, వన్నియ కుల క్షత్రియ కార్పొరేషన్ చైర్ పర్సన్ వనిత, ఐసిడిఎస్ జోనల్ చైర్ పర్సన్ శైలజా రెడ్డి, డి ఆర్డి ఎ పిడి తులసి, సాంఘీక, బిసి సంక్షేమ శాఖల అధికారులు రాజ్య లక్ష్మి, రబ్బానీ భాష సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.ముఖ్యమంత్రి వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫాలకు పదవ తరగతి ఉత్తీర్ణత, వధువుకు కనీస వయోపరిమితి 18 ఏళ్ళుగా వరునికి 21 ఏళ్ళుగా నిర్దేశించిందని ఎంపీ ఎం రెడ్డప్ప పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వంలో చిన్నారులు పదో తరగతికి వచ్చే సరికి వారికి 15 ఏళ్ళ వయసు వస్తుందని, మన ప్రభుత్వం 1 వ తరగతి నుండి అప్పటికే ఏటా అందిస్తున్న రూ. 15,000 జగనన్న అమ్మ ఒడి సాయం ఇంటర్ వరకూ కూడా ఇస్తుండటంతో వారికి 17 ఏళ్ళ వయస్సు వచ్చే సరికి వారి ఇంటర్ చదువు కూడా పూర్తవుతుందని ఆయన చెప్పారు. కళ్యాణమస్తు, షాదీ తోఫాలలో వధువుకు 18 ఏళ్ళు, వరునికి 21 ఏళ్ళ వయో పరిమితి ఉండటం, మన ప్రభుత్వం జగనన్న విద్యా దీవెన ద్వారా పూర్తి ఫీజు రీఇంబర్స్మెంట్, జగనన్న వసతి దీవెన ద్వారా ఏటా రూ. 20,000 వరకు ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. పాటు కళ్యా ణమస్తు, షాదీ తోఫా ప్రోత్సాహకాలు కూడా ఉండడంతో వారు గ్రాడ్యు యేషన్‌లో చేరి పూర్తి చేస్తారన్న నమ్మకంతో పాటు బాల్య వివాహాలకు కూడా అడ్డుకట్ట వేయడం జరుగుతుందన్నారు. . వైఎస్సార్ కళ్యాణ మస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకం ప్రారంభించినప్పటి నుంచి ఏ త్రైమాసికానికి ఆ త్రై మాసికం పూర్తయిన వెంటనే చెల్లిస్తూ, ఇప్పుడు అందిస్తున్న సాయంతో కలిపి రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 56,194 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ. 427.27 కోట్లు జమ చేసినట్లు జడ్పీ చైర్మన్‌తెలిపారు.

# పేదోడి ఆకలి తీర్చడానికే అన్నా క్యాంటీన్...

మొదటిపేజీతరువాయి....

ఈ సందర్భంగా భువనమ్మ మాట్లాడుతూ కుప్పం కు టుంబ సభ్యుల ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్ ప్రారం భించడం చాలా సంతోషంగా ఉందని. పేదవాడికి మూడు పూటలా అతి తక్కువ ఖర్చుతో కడుపునిండా అన్నం పెట్టా లనే ఉద్దేశంతో చంద్రబాబు అన్నా క్యాంటీన్లను ప్రారం భించారని,రాష్ట్రవ్యాప్తంగా 2018లో 364 క్యాంటీన్లను ఏర్పాటు చేసి ఒక్క రోజులో ఈ క్యాంటీన్లలో 2.25లక్షల మంది భోజనం చేసేవారని.ఒక్క సంవత్సరంలో అన్నా క్యాంటీన్లలో 7.50కోట్ల మంది తమ ఆకలిని తీర్చిందని ఆ మె గుర్తు చేశారు.అన్నా క్యాంటీన్ల వంటి గొప్ప కార్యక్ర మాన్ని గతంలో ఏ ప్రభుత్వమూ నిర్వహించలేదని, అటు వంటి కార్యక్రమాన్ని జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వ చ్చాక పేదవాడి ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లను కూల్చే శారు,నిలిపేశారని, కానీ తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు అన్నా క్యాంటీన్లను నిర్వహిస్తే వారిపై నిర్బం ధాలు, దాడులకు వైసీపీ సర్కార్ దిగింది.జగన్ సర్కార్ ఎన్ని ఇబ్బందులు పెట్టినా తెలుగుదేశం కార్యకర్తలు ఎ క్కడా వెనకడుగు వేయకుండా రాష్ట్రంలో నేడు 150 క్యాంటీన్లను నడుపుతుండడం వారందరికీ నా కృతజ్ఞతలు, అభినందనలు అని ఆమె తెలిపారు. కుప్పం కుటుంబ సభ్యుల ఆకలి తీర్చాలనే ఉద్దేశంతో 3 అన్నా క్యాంటీన్లను ప్రారంభిస్తున్నాట్లు వీటితో కలిపి కుప్పం కుటుంబ సభ్యులకు మొత్తం 4 అన్నా క్యాంటీన్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

**మీ అభిమానాన్ని, విశ్వాసాన్ని ఎప్పటికీ మరువలేం...**

కుప్పం కుటుంబ సభ్యులు చంద్రబాబుపై పెట్టుకున్న న మ్మకం, విశ్వాసం, అభిమానాన్ని మా కుటుంబం ఎప్పటికీ మరచిపోనని, కుప్పం నియోజకవర్గంలో ఎలాంటి పరిస్థితులు వచ్చినా చంద్రబాబుతోనే కుప్పం ప్రజలు నిలుస్తు న్నారని,రాష్ట్ర భవిష్యత్తు, కుప్పం ప్రజల భవిష్యత్తు బా గుండాలంటే చంద్రబాబే సరైన వ్యక్తి అని చెబుతున్న కు ప్పం ప్రజల నమ్మకానికి తమ కుటుంబం ఎప్పుడు రుణ పడి ఉంట్టుంది అని ఆమె తెలిపారు.చంద్రబాబు జైల్లో ఉన్న 53రోజులు కుప్పం కుటుంబ సభ్యులు పడిన బాధ,



భోజనం వడ్డిస్తున్న నారా భువనేశ్వరి

ఆవేదన వర్ణించలేనిదని. వైసీపీ ప్రభుత్వం ఎన్ని ఇబ్బం దులు పెట్టినా చంద్రబాబుకోసం నిరాహారదీక్షలు, మౌనదీ క్షలను వెనక్కి తగ్గకుండా చేసిన ప్రతి ఒక్కరికీ ఆమె కృత జ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుప్పం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మండల అ ధ్యక్షులు బాబు నాయుడు, మాజీ ఎంపీపీ మునిరాజు, జడ్పిటిసి బేటప్ప నాయుడు, మాజీ ఏఎంసి చైర్మన్ చంద్రశేఖర్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సుబ్బు, తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు హేమంబర్ గౌడ్, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ,సర్ప ంచులు, అభిమానులు పాల్గొన్నారు.

### విద్యా వనరుల కేంద్రానికి ఇంవేటర్ వితరణ



కార్వేటినగరం, **మేజర్‌న్యూస్:**కార్వేటి నగరంలో ఉన్న మండల విద్యా వనరుల కేంద్రానికి ఇంవేటర్‌ను శ్రీ లక్ష్మీన రసింహ విద్యాసంస్థల డైరెక్టర్ దిలీప్ కుమార్ మండల విద్యాశాఖ అధికారులు విజయ్ కుమార్ మనోజ్ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ దాతను ఘనంగా సన్మానించారు.

# విజ్ఞానగిరిపై శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆలయ అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

**- శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక్ శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం అనుబంధ దేవాలయం విజ్ఞానగిరిపై వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవాలయం అభివృద్ధి పనులను శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించి పనులను ఇంకా వేగవంతం చేయాలని కాంట్రాక్టర్ సూచనలు చేశారు, ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణానిలో నడి బొడ్డులో ఏర్పాటైన విజ్ఞానగిరి కొండపై వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులు ఇంకా వేగవంతం చేయండి. అప్పుడే సెంట్రింగ పనులను కూడా పరిశీలించి తొందరలోనే స్లాబ్ నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు కాంట్రాక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వచ్చే ఆడికృతిక బ్రహ్మోత్సవానికి ఈ యొక్క అభివృద్ధి పనులను పూర్తి చేసుకుంటుందని తెలియజేశారు. సుమారు మూడు కోట్ల రూపాయలుతో ప్లాట్ ఫారం, దానిపైన మండపము పనులు కాంట్రాక్టర్ అత్యంత వేగవంతంగా పనులు చేస్తున్నారు. ఇంకా మరింత వేగవంతం చేయాలని కాంట్రాక్టర్ తెలియజేశారు. పనులలో నాణ్యత పరిమాణాలు ఎక్కడ కూడా రాజీ పడకుండా పనులను చేస్తున్నారని తెలియజేశారు. కాంట్రాక్టు అభినందనలు తెలిపారు. అదేవిధంగా విజ్ఞానగిరి కొండ కింద వినాయక స్వామి మండపాన్ని కూడా త్వరలో ప్రారంభించాలని కాంట్రాక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, కాంట్రాక్టర్ గుమ్మడి బాలకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.





## గ్రామీణ యువకుల్లో ప్రతిభను వెలికి తీసేందుకే
# ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు : జేసీ శ్రీనివాసులు

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో గల క్రీడా అనుభవాలను వెలికి తీసి నైపుణ్యాన్ని పెంచేందుకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు అన్నారు. విశాఖలో జరిగిన ఆడుదాం ఆంధ్ర ముగింపు కార్యక్రమంలో వాలీబాల్ టోర్నమెంటులో మూడవ స్థానం పొందిన గుడిపాల మండలం కొత్త పల్లి గ్రామానికి చెందిన యువకులను ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అభినందించారు.

# జిల్లా కోర్టు భవనాల నిర్మాణం పనులు పూర్తి చేయాలి

**- పూర్తి చేసి భవనాలను మార్చి రెండు లోపల అప్పగించాలి**
**- జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** చిత్తూరులో నిర్మిస్తున్న జిల్లా కోర్టు భవనాల సముదాయ పనులను వేగవంతం చేసి మార్చి రెండవ తేదీ లోపల అప్పగించాలని జాయింట్ కలెక్టర్ పి .శ్రీనివాసులు అన్నారు. మంగళవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య, డ్వామా పిడి రాజశేఖర్, ఎస్ డి సి శివయ్య, రోడ్లు భవనాల శాఖ ఎస్ ఈ మునీశ్వర రెడ్డి, జోన్స్, కాంట్రాక్టర్ ప్రతినిధులతో తదితరులతో ఛాంబర్ లో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మార్చి రెండు లోపల భవనాల నిర్మాణాలను ఇతర ఏర్పాట్లను పూర్తి చేసి అప్పగించాలని అన్నారు. మార్చి మొదటి వారంలో కోర్టు భవనాలను ప్రారంభించే అవకాశం ఉన్నందున పనులను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రిని బ్రహ్మండంగా నిర్వహిద్దాం

**- ఆలయ కార్యనిర్వహణ అధికారి వి నాగేశ్వరరావు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నెరవేర్చాలని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి నాగేశ్వరరావు పత్రిక విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు ఇటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు జరుగుతున్నాయని తెలిపారు. బ్రేక్ దర్శనాలు, సామాన్య భక్తులకు దర్శనాలు, స్థానికులకు దర్శనాలు, ప్రత్యేక క్యూలైన్ ద్వారా దర్శనాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 3న పల్స్ పోలియోను విజయవంతం చేయండి

**- జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య**

**చిత్తూరు మేజర్‌న్యూస్, మేజర్‌న్యూస్:** మార్చి నెల మూడో తేదీన నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య అన్నారు. మంగళవారం పల్స్ పోలియో విజయవంతానికి సంబంధించి కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం డిఆర్ఓ సమావేశ మందిరంలో నిర్వహించారు. రానున్నకాలంలో ఎవరికి పోలియో వ్యాధి రాకూడదనే వుద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని అందరూ సమన్వయంతో విజయవంతం చేయాలనన్నారు. అన్ని శాఖల వారు ఈ కార్యక్రమం గురించి ప్రజలకు తెలియజేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రధానంగా స్కూళ్లలో విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులకు తెలియజేసే విధంగా చేయాలనన్నారు. భారీ ఎత్తున నిర్వహించిన ఈ కార్యక్రమానికి అందరూ సహకరించి విజయవంతం అయ్యేలా చూడాలని భావి భారత పౌరులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండాలంటే ఈ కార్యక్రమం విజయవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ సందర్భంగా పల్స్ పోలియోకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ రాజశేఖర్, డిఆర్డిఏ పిడి తులసి, చిత్తూరు పట్టణ సీఐ విశ్వనాథరెడ్డి, సి సెక్షన్ సూపర్డెంట్ సూపరిండెంట్ గుణశేఖర్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవిరాజు ఇతర అధికారులు పాల్గొన్నారు.




# పరమ లఘుమంజూష అనే గ్రంథంపై జాతీయ సదస్సు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వ్యాకరణ శాస్త్రంలోని పరమ లఘుమంజూష అనే గ్రంథంపై రెండు వారాలు పాటు జరిగిన జాతీయ సదస్సు విశ్వవిద్యాలయంలోని చెలికాని అన్నారావు సభా భవనంలో మంగళవారం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా శంకరాచార్య యూనివర్సిటీ ఆఫ్ కేరళ, కాలడి పయ్యన్నూర్ రీజనల్ సెంటర్, డైరెక్టర్ ప్రొఫెసర్ విష్ణు నంబూతిరి విచ్చేసి మాట్లాడారు. వ్యాకరణ శాస్త్రంలో ఎన్నో నిగూఢమైనటువంటి అంశాలు నిక్షిప్తమై ఉన్నాయని, ఆ అంశాలను తెలియజేయడానికి ఎన్నో గ్రంథాలు రచించడం జరిగిందన్నారు. అందులో ప్రత్యేకంగా శబ్దాలపైనే కాకుండా అర్థాలు పైన విశేషమైనటువంటి జ్ఞానం పొందడం కొరకు నాగేశభట్టుల వారిచే రచింపబడిన "పరమ లఘుమంజూష" గ్రంథాన్ని కూలంకషంగా సదస్సులో బోధించామని తెలియజేశారు. అర్థ, వాక్య జ్ఞానాన్ని తెలుసుకోవడానికి ఈ గ్రంథం చాలా ముఖ్యమని, సంస్కృత భాషపై విశేష జ్ఞానాన్ని సాధించడానికి ఈ గ్రంథం ఎంతో తోడ్పడుతుందని వివరించారు. అకాడమిక్ డీన్ ప్రొఫెసర్ టి.వి. రాఘవాచార్యులు మాట్లాడుతూ ప్రతి పదం అర్థము చక్కగా తెలిసినప్పుడు మాత్రమే చక్కటి భాషను ప్రయోగించగలుగుతామని, అటువంటి అర్థ జ్ఞానం ఈ గ్రంథం ద్వారా తెలుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వవిద్యాలయం



ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.ఆర్.జె.రమాశ్రీ విచ్చేసి అధ్యక్షత వహించి స్వాగతోపన్యాసం చేశారు. పరమ లఘు మంజూష అనే గ్రంథంపై జాతీయ కార్యశాలను నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని వివరించారు. ఈ సదస్సు ద్వారా విద్యార్థులు గ్రంథంలోని అనేక విషయాలను తెలియజేశామన్నారు. వ్యాకరణ విభాగం అధ్యక్షులు ప్రొఫెసర్ పంకజ్ కుమార్ కార్యక్రమానికి కోఆర్డినేటర్ గా, అడిషనల్ కోఆర్డినేటర్స్‌గా డాక్టర్ తాతచార్యులు, డాక్టర్. యశస్వి, డాక్టర్ సంతోష్ మాజీ, డాక్టర్ గోపేష్ పాండే, డాక్టర్ ఉదయన హెగ్డే, సభ సంచాలకులుగా డాక్టర్ యశస్వి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయంలోని విభిన్న విభాగాల ఆచార్యులు, స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ధి కోసమే టీటీడీపై దుష్ప్రచారం

**- బీజేపీ నేత భానుప్రకాష్‌పై వైసీపీ నేతల మండిపాటు**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** తన రాజకీయ లబ్ధికోసమే బీజేపీ నేత భానుప్రకాష్ రెడ్డి క్షేత్రంపై, ఈవో ధర్మారెడ్డిపై దుష్ప్రచారానికి పాల్పడుతూ బ్లాక్ వైఎస ఆర్సీపీ నేతలు ధ్వజమెత్తారు. మంగళవారం ప్రెస్ క్లబ్లో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన టీటీడీ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని, ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైఎస్ఆర్సీపీ యువజన విభాగం నేత పసుపులేటి సురేష్, టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ వాసు యాదవ్, వైఎస్ఆర్ సేవాదళ్ నేత అరుణీయాదవ్ మాట్లాడారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గా ఏనాడు పార్టీ కోసం పని చేసిన దాఖలాలు లేవన్నారు. బీజేపీ పార్టీ నేతగా ప్రపంచ ప్రసిద్ధి గాంచిన టీటీడీపై నిరంతరం తప్పుడు ప్రచారం చేస్తూ టీటీడీ ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నాలకు పూనుకుంటున్నారు. ప్రజలపై కక్ష కట్టి అభివృద్ధికి అడ్డుపడడుతూ మరోపక్క టీటీడీలో తన వ్యాపారాలు సాగలేదని అక్కసుతో తప్పుడు ప్రచారాలతో దిజగారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. తన లాబీ కోసం ఢిల్లీలో బీజేపీ నేతలను కలిసేందుకు వెళ్లిన ఆయన అక్కడ ప్రెస్‌మీట్ పెట్టి టీటీడీపై, టీటీడీ ఈవో ధర్మారెడ్డిపై అసత్యపు ఆరోపణలు చేయడం చూస్తే భానుప్రకాష్ పిచ్చి పరాకాష్టకు చేరిందన్నారు. గతంలో టీటీడీ బోర్డు సభ్యుడుగా ఇటు భక్తుల సంక్షేమాన్ని అటు టీటీడీ అభివ గురించి ప్రస్తావించక కేవలం దర్శన టిక్కెట్లు, వీఐపీ లేఖలతో దోచుకున్న చరిత్ర నీదని విమర్శించా టీటీడీని, తిరుమల శ్రీవారిని అడ్డుపెట్టుకొని దోచుకుని నేడు విలాసవంత జీవనం సాగిస్తున్న నివ విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. నిజాయితీతో, నిబద్ధతతో భక్తుల సంక్షేమం కోసం, టీటీడీ అభివృద్ధి కోసం టీటీడీ ఈవో నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. అలాంటి అధికారిని టార్గెంట్ వేస్తూ తప్పుడు విమర్శలు చేయడం, టీటీడీని తన ప్రయోజనాలకు అడ్డాగా వాడుకొనే బ్రోకరిజం విధానాన్ని మానుకోవాలని హితవు పలికారు. లేని పక్షంలో తిరుమల శ్రీవారి ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపీ నాయకులు అనిల్ రెడ్డి, ఆనంద్, కిరణ్ రాయల్ పాల్గొన్నారు.



## విలేఖరిపై దాడికి టీడీపీ సంఘీభావం



అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న తెలుగుదేశం శ్రేణులు

**గుడిపాల, మేజర్‌న్యూస్:** అనంతపురం రాప్తాడు సభలో ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్‌పై జరిగిన దాడికి వ్యతిరేకంగా మండలంలోని జర్నలిస్టులు మంగళవారం నిరసన వ్యక్తం చేసిన సందర్భంగా తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యక్రమానికి సంఘీభావం ప్రకటించారు. వైసీపీ ప్రభుత్వంలో పత్రికా స్వేచ్ఛ పూర్తిగా హరించిందని వారు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. జర్నలిస్టులకు అండగా తెలుగుదేశం పార్టీ నిలుస్తుందని మండల అధ్యక్షుడు సుబ్బానాయుడు తెలిపారు. ఇప్పటికైనా జర్నలిస్ట్‌పై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సుబ్రహ్మణ్యం నాయుడు చంద్రమోహన్, ప్రతాప్ నాయుడు, చిట్టి యాదవ్, కొత్తపల్లి చల్ల ,కిట్టు తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటీ తహశీల్దార్‌కి వినతిపత్రం ఇస్తున్న జర్నలిస్టులు

### విలేఖరిపై దాడి అప్రజాస్వామికం

జర్నలిస్టులపై దాడి అప్రజాస్వామిక చర్య అని గుడిపాల మండల జర్నలిస్టులు ధ్వజమెత్తారు. మంగళవారం అనంతపురం రాప్తాడు నందు వైసీపీ ఆధ్వర్యంలో సిద్ధం సభ నందు ఆంధ్ర జ్యోతి ఫోటో జర్నలిస్ట్ కృష్ణపై దాడి జరిగిన సందర్భంగా గుడిపాల మండల జర్నలిస్టులు దాడికి వ్యతిరేకంగా మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ కళ్యాణికి వినతిపత్రం అందించారు. జర్నలిస్టులపై దాడి ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని ఇప్పటికైనా దాడి చేసిన అల్లరి మూకలపై వెంటనే చర్యలు తీసుకోవాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలియజేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల విలేకరులు రమేష్ కుమార్, నంబిక రాజ్ కాళిదాస్, ప్రతాప్, సుందర్, శీను సూర్య, తదితరులు పాల్గొన్నారు.

## విలేజ్ క్లీనిక్‌ను సందర్శించిన నోడల్ ఆఫీసర్



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని దుర్గసముద్రం గ్రామపంచాయతీ విలేజ్ క్లీనిక్‌ను ఆశ నోడల్ ఆఫీసర్ కృష్ణవేణి, సూపర్ వైజర్ జమున సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోగల గర్భవతులను, ప్రజలకు ఆరోగ్య పరిరక్షణపై సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. గర్భవతులను పరిక్షించి సరైన సమయంలో ప్రసవం కావడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆహార నియమాలు, సమయానుకూలంగా చేయించుకోవలసిన పరీక్షలు, వాడవలసిన మాత్రలు గురించి వివరిస్తూ, తగిన మందులను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్‌పి నాగలక్ష్మి , ఏఎన్ఎం సునీత, ఆశా కార్యకర్త అగస్తమ్మ, గ్రామస్థులు పాల్గొన్నారు.

## భార్య మీద కోపంతో భర్త ఆత్మహత్యాయత్నం .. కాపాడిన పోలీసులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తన భార్య మీద కోపంతో భర్త అవ్వచారి కోనలో దూకేందుకు యత్నించిన భక్తుడిని తిరుమల టూ టౌన్ పోలీసులు కాపాడారు. విజయవాడకు చెందిన సాయి హర్ష(32 శ్రీవారి దర్శనార్థం కుటుంబ సభ్యులతో సోమవారం సాయంత్రం తిరుమలకు చేరుకుని సప్తగిరి రెస్ట్ హౌస్‌లో దిగారు. రాత్రి దర్శనానికి వెళ్లారు.. ఆ సమయంలో భార్యాభర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ క్రమంలో సాయి హర్షకు భార్య చెప్పా పెట్టకుండా వదిలి వెళ్ళిపోయింది. దీంతో మనస్థాపం చెందిన సాయి హర్ష తిరుమల నుండి తిరుపతికి వెళ్లే నడక దారిలో తెల్లవారుజామున నాలుగు గంటలకు బయలుదేరి వెళ్లి... మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో అక్కడ డిస్ప్లే బోర్డులపై ఉన్న నంబరు ఆధారంగా టూటౌన్ సిఐ సత్యనారాయణకు నేను కోనలో దూకేస్తున్నాను అని ఫోన్ చేశాడు. దీంతో వెంటనే స్పందించిన సి ఐ సత్యనారాయణ తన సిబ్బందిని అప్రమత్తం చేసి సాయి హర్షను కాపాడారు. సప్తగిరిలో ఉంటూ సాయి హర్ష కోసం వెతుకుతున్న అతని తండ్రికి అతన్ని అప్పగించారు. వారు సీఐకి సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.



# టీడీపీని ఆదరించండి..అభివృద్ధి చేస్తాం

### - పూతలపట్టు ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్



**ఐరాల, మేజర్‌న్యూస్:** పూతలపట్టు నియోజక వర్గం తవణంపల్లె మండలంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం డాక్టర్ కలికిరి మురళిమోహన్ మంగళవారం నిర్వహించారు. తెలుగు దేశం పార్టీకి రానున్న ఎన్నికలలోఓట్లు వేసి ఆదరించండి అభివృద్ధి చేస్తామని మురళీ మోహన్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ. పూతలపట్టు నియోజకవర్గంలో టీడీపీ ఇంటింటి ప్రచారంకు అపూర్వ స్వాగతం లభిస్తుందని, మునుపెన్నడూ చూడని రీతిలో అనూహ్య స్పందన ప్రజల నుండి వస్తుందని స్పష్టం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తవనంపల్లె మండలంలో తెలుగుదేశం పార్టీకి ప్రజల నుండి స్పందన రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలను పట్టించుకునే పరిస్థితి లేదని, కనీసం గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కూడా సమకూర్చే వారే కరువయ్యారన్నారు. టీడీపీ, జనసేన విజయం సంకేతం కనిపిస్తోందని, పూతలపట్టు నుంచే టీడీపీ విజయ దుధుంబి మ్రోగించనుందని ఆయన వెల్లడించారు. మాటలకు అర్థం తెలియని వ్యక్తి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ అని, వైసీపీకి లాక్కోవడం తప్ప ఇచ్చే గుణం లేదన్నారు. టీడీపీ నాయకుడు తన అమ్మ సంవత్సరికం గుర్తుగా కుక్కర్‌ను పంపిణీ చేస్తే దానిని కూడా వైసీపీ నాయకులు రాజకీయం చేసారని మండిపడ్డారు. లాక్కోవడం తెలిసిన వీళ్ళకి ఇవ్వడంలో ఉండే పరమార్థం ఏమీ తెలుసునని, రాజకీయాల్లో ఉన్నాం కదా అని నోటికి వచ్చినట్లు మాట్లాడితే సునీల్ కుమార్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందన్నారు. టికెట్టు ఇస్తే ఒకలా, ఇవ్వక పోతే మరోలా మాట్లాడే వ్యక్తి గురించి నేను మాట్లాడదలుచుకోవడం లేదన్నారు. మురళీమోహన్ తత్వం, రాజీ లేని పోరాటం గురించి నీ చుట్టూ ఉండే వాళ్ళని అడిగి తెలుసుకో సునీల్ అని హెచ్చరించారు. మురళీమోహన్ ఒక్కరికీ తొత్తు కాదని, మురళీ మోహన్ అనే పేరు ఎత్తి మాట్లాడే జ్ఞానం కానీ, గుణం కానీ సునీల్‌కు లేదన్నారు. గత ఎన్నికల్లో టికెట్ ఇవ్వనందుకు చెయ్యి కోసుకున్న వ్యక్తి, ఈ సారి టికెట్ ఇచ్చాక ఏం చేశాడో తెలియడం లేదని ఎద్దేవా చేశారు. టిక్కెట్ ఇవ్వనందుకు చెయ్యి కోసుకున్న నువ్వు, టికెట్ ఇచ్చిన తరువాత ఇంకేమైనా కోసుకుంటే నిన్ను నమ్ముకున్న కుటుంబం, ప్రజలు ఏమైపోవాలన్నారు. సైకో యాటిట్యూడ్ ఉన్న సునీల్ లాంటి వ్యక్తులు ఆనందం వచ్చిన, బాధ వేసిన తట్టుకోలేరని చెప్పారు. ఏ పరిస్థితిలోనైనా వ్యక్తిత్వం చాలా ముఖ్యంమని, మహా భారత పర్వం ఇప్పుడే మొదలైందని, నా చుట్టూ సునీల్ తిరిగితే కీచక పర్వం మొదలు అవుతుందని హెచ్చరించారు. రాజకీయాల్లో నువ్వు ఏం పని చేయగలవో ప్రజలకు చెప్పాలని, నేను దాచి పెట్టింది ఓపెన్ చేస్తే సునీల్ తట్టుకోలేడని పూతలపట్టు టిడిపి, జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్ హెచ్చరించారు.

# మార్పు కోసం గ్లాసు గుర్తుకు ఓటు వేయండి

### - వినుత కోటాని ఆశీర్వదించండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జనసేన విజయ యాత్ర శ్రీకాళహస్తి నియోజక వర్గంలో ఇంటింటికీ ప్రచారంలో భాగంగా మంగళవారం శ్రీకాళహస్తి పట్టణం గోపాలవనంలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నిర్వహించిన నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి వినుత కోటా నిర్వహించారు. పట్టణంలో ప్రచారం నిర్వహించి రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వం అవశ్యకతను వివరించారు. రాష్ట్ర ప్రజల కోసం పోరాడుతున్న జనసేన పార్టీని, పవన్ కళ్యాణ్‌ని ఆదరించాలని, నియోజకవర్గంలో వినుత కోటాని ఆశీర్వదించి, గాజు గ్లాసు గుర్తుకి ఓటు వెయ్యాలని ప్రజలను కోరారు. మార్పు కోసం జనసేన పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. డ్రైనేజ్ కాలువలు పరిశుభ్రం చెయ్యడం లేదని, స్ట్రీట్ లైట్లు వేయలేదని, అధిక ధరలతో చిన్న కుటుంబాలు ఇబ్బంది పడుతున్నట్టు తెలిపారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తోట గణేష్, ఉపాధ్యక్షులు రవి కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు ప్రమోద్, కవిత, రాజ్య లక్ష్మి, ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య,పేట చంద్ర శేఖర్, నాయకులు నక్కా ప్రసాద్, లక్ష్మి, రాజేష్, గురవయ్య, సురేష్ గరిక, తోట సురేష్, శారద, ఉదయ్, మల్లిగుంట చిన్న మునాయ్య జనసైనికులు దినేష్ , బబ్లూ , బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూశాఖలో రాజకీయ రాబందులు!

### - ఎన్నికల్లో ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతారు

చౌడేపల్లి, మేజర్‌న్యూస్: పడమటి మండలా ల్లో రెవెన్యూ శాఖలో ఏదైనా పని ఉన్ననూ, సమస్యల పరిష్కారం కావాలంటే, తమ భూములు భాగపరిష్కారం చేయాలంటే గ్రామ పంచాయతీ స్థాయిలో కొందరు రాజకీయ నాయకులు ఉన్నారు. వాళ్ళ అనుమతి ఖచ్చితంగా తీసుకోవాల్సిందే లేదంటే ఎన్ని నెలలు గడచినా నీకు పాసుపుస్తకం కాదుకదా కులదృవీకరణ పత్రం కూడా రాకుండా చేస్తారు. అలా చెయ్యడమే తమ భాద్యతగా భావిస్తుంటారు. ఇలాంటి వారివలన ప్రభుత్వం పైన వ్యతిరేకత పెరుగుతుంది. మన ప్రస్తుత ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్ననూ ప్రభుత్వం పైన సానుకూలత గల ఓటర్లను గ్రామీణ స్థాయి ద్వితీయ శ్రేణి నాయకులు అడ్డుకట్ట వేస్తున్నారు. వారు ఏదిచెప్తే అది చేయాలని అటు అధికారులకు హుకుం జారీచేస్తున్నారు. అలా హుకుం జారీ చేయటం వలన మన పతం నెగ్గించుకున్నాములే అనుకుంటున్నారు. వాళ్ళు పరోక్షంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేస్తున్నారు. దీనికి తోడు గ్రామ రెవెన్యూ అధికారులు సైతం చోటా నాయకుల మాటలు విని చేయాల్సిన పనులు చేయడం లేదు. ఒక ప్రభుత్వ ఉద్యోగి తన విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం నేరం కాదా! ఒక కుటుంబం భాగపరిష్కారంకు దాదాపుగా మూడు–నాలుగు నెలలుగా రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతోంది. ఒక జర్నలిస్ట్ దాదాపు 70–80 ఎకరాలు భూమి కబ్జా అయింది. సర్వేచేసి అసలైన లబ్ధిదారులకు భూమి అప్పగించండి అంటూ మార్చి నెలనుండి కార్యాలయాల చుట్టూ తిరుగుచున్నాడు. సిసిఎల్ఏ నుండి వచ్చిన ఉత్తర్వులను పక్కన పెట్టారు. ఒక చోటా రాజకీయ నాయకుడు ప్రభుత్వ డ్రైనేజ్‌ని పూర్తిగా పూడ్చివేసి ప్రహరీ నిర్మాణం చేశాడని ఎన్నిసార్లు స్పందనలో పెట్టినా పట్టించుకోని అధికారులు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తుంది. ప్రభుత్వం నువ్వు ఏపార్టీ అని చూడకుండా సంక్షేమ ఫలాలు ఇస్తుంది.ఐతే గ్రామస్థాయి నాయకులు మాత్రం వీడు మనవాడు, వాడు ఇతర పార్టీ వాళ్ళు అని వివక్షత చూపిస్తూ గ్రామీణ స్థాయిలో ఓటుబ్యాంకును నిర్యాణం చేస్తున్నారు. ముఖ్యంగా చెప్పాలంటే చిత్తూరు జిల్లా, చౌడేపల్లి మండలంలో ఈ విధముగా ఎక్కువ జరుగుతున్నాయి.ఈ విధముగా చేస్తుంటే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ నాయకులు ప్రజల్లోకి వెళ్ళి ఏవిధంగా ఓట్లు అడిగే పరిస్థితి కనబడటం లేదు. ఇప్పటికే కొన్ని గ్రామ పంచాయతీలలో ఈ చోటా నాయకుల పెత్తనం హద్దు మీరింది. వచ్చే ఎన్నికల్లో ఎలా ఓట్లు అడుగుతారో చూద్దాం అని టీ కొట్టుకబుర్లు జరుగుతున్నాయి. ఇప్పటికైనా అధికార పక్షం నాయకులు మేలుకొని ఇలాంటి వాళ్ళను పక్కన పెట్టకపోతే ఓటర్లను పోగొట్టుకోవాల్సి ఉంటుంది. ఈ విషయంలో స్థానిక ప్రజా ప్రతినిధులు ఈ విషయాన్ని అదిష్టానం దృష్టికి తీసుకొని పోవాల్సిన అవసరం ఉంది. ఇలానే కొనసాగితే గ్రామీణ ప్రాంతాలలో ఓటుబ్యాంకు గల్లంతౌవడం ఖాయం.

# దేశ చరిత్రలోనే వలంటరీ వ్యవస్థను ప్రవేశపెట్టిన ఘనత సీఎం జగన్‌దే

## - డిప్యూటీ సీఎం నారాయణస్వామి

**ఎస్ఆర్‌పురం మేజర్‌న్యూస్:** ఎస్ఆర్‌పురంలో మంగళవారం వలంటీర్లకు వందనం కార్యక్రమంలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి పాల్గొన్నారు ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్‌రెడ్డి సచివాలయాల పరిధిలో ప్రతి 50 గృహాలకు ఒక వాలంటీర్ ను నియమించి అర్హత గల ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలను అందిస్తున్నారని తెలిపారు. డిప్యూటీ సీఎం వాలంటీర్ల సేవలను కొనియాడారు. దేశ చరిత్రలో వాలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టిన ఏకైక సీఎం మన జగన్ మోహన్ రెడ్డి అన్నారు. మండలంలో ఎన్నికైన సేవారత్నకు రూ. 30, సేవ మిత్రకు రూ. 15 వేలు నగదును పంపిణీ చేసి వారి నిస్వార్థ సేవలకు డిప్యూటీ సీఎం సెల్యూట్ చేశారు. సెలవుదినాలతో సంబంధం లేకుండా ప్రతి నెలా ఒకటవ తేదీ అవ్వాతాతలకు, వికలాంగులకు వారి తలుపు తట్టి పెన్షన్ లను అందజేసున్నారన్నారు. అవినీతికి తావులేకుండా ప్రజలకు సేవచేస్తున్న వాలంటీర్ల సేవా దృక్పథానికి గర్విస్తున్నానని తెలిపారు. వాలంటీర్ లు అందిస్తున్న



సేవలతో ప్రజల అభిమానాన్ని సంపాదించుకోగలిగారన్నారు. వాలంటీర్‌లు అందిస్తున్న నిస్వార్థ సేవలకు ప్రోత్సాహకరంగా రాష్ట్ర ప్రభుత్వం సేవారత్నకు రూ.30 వేలు, సేవామిత్ర కు రూ.15 వేలు అందించడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపిక వాలంటీర్లకు అవార్డులను ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రమణ ప్రసాద్ రెడ్డి డిసిసిబి డైరెక్టర్ బాలసుబ్రమణ్యం రెడ్డి ఎంపీపీ సరిత జనార్ధన్ ఎంపీడీవో కృష్ణయ్య స్థానిక సర్పంచ్ హరిత కుప్పయ్య మాజీ సర్పంచ్ విజయబాబు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఇష్టమైన రంగంపై దృష్టి సారించాలి

### - సీనియర్ సివిల్ జడ్జి ఐ కరుణకుమార్

**చిత్తూరు, మేజర్‌న్యూస్:** విద్యార్థులు వారికి ఇష్టమైన రంగాన్ని ఎంచుకొని ఉన్నత శిఖరాలకు చేరాలని సీనియర్ సివిల్ జడ్జ్, న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి డాక్టర్ ఐ కరుణ కుమార్ తెలిపారు. మంగళవారం చిత్తూరు నగరంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రపంచ సోషల్ జస్టిస్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కు కల్పించడం జరిగిందన్నారు. భారత రాజ్యాంగంలో సామాజిక, ఆర్థిక, రాజకియంగా అందరికీ సమాన హక్కులు కల్పించడం జరిగిందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం వసతి గృహాన్ని, వంట గదిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాలల కన్వీనర్, అరుణ, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ నాగేశ్వరరావు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి మూర్తి, ప్రిన్సిపాల్ జయభారతి, తదితరులు పాల్గొన్నారు.

# మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డిపై హత్యాయత్నం దోషులను కఠినంగా శిక్షించాలి

## - రాష్ట్ర అధికార ప్రతినిధి హేమాద్రి నాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధికార ప్రతినిధి హేమాద్రి నాయుడు

**గుడిపాల, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ కార్యకర్త కత్తిపోట్లతో తీవ్రంగా గాయపరిచిన దుండగులు కఠినంగా శిక్షించాలని రాష్ట్ర అధికార ప్రతినిధి హేమాద్రి నాయుడు మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు అధ్యక్షుడు మర్రి శశిధర్‌రెడ్డిపై హత్యాయత్నం తీవ్రంగా ఖండిస్తున్నామని హత్య ప్రయత్నించిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఒంగోలు సంఘమిత్ర ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పరిస్థితి ఆందోళనకరం. రాబోయే రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి కచ్చితంగా వస్తుందని ఆయన తెలిపారు. తెలు గుదేశం పార్టీ కార్యకర్తలు బయట తిరగాలంటేనే భయమేస్తుందని ఆయన మీడియా ప్రతినిధులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి హేమాద్రి నాయుడు పాల్గొన్నారు.

# వైస్ యం.పి.పి తమిమ్ నూతన గృహానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి



**వి.కోట మేజర్‌న్యూస్:** వి.కోట కుప్పం పర్యటన ముగించుకొని వి.కోట మండల వైస్ యం.పి.పి తమిమ్ నూతన ఇంటికి విచ్చేసి రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్‌రెడ్డి కుప్పం పర్యటన భాగంగా విచ్చేస్తున్నా రని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యం.పి రెడ్డప్ప, పలమనేరు శాసనసభ్యులు యన్. వెంకటేగౌడ, రాష్ట్ర కార్యదర్శి పి.యన్. నాగరాజు, ఎంపిపి కె.యువరాజు, మండల కన్వీనర్ బాలగురునాథ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరుసగా నాలుగో ఏడాదివంటీర్ల సేవా పురస్కారాలు



**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోట సేవా భావంతో సేవలందిస్తున్న వలంటీర్ల సేవలను గుర్తిస్తూ ఏపీ ప్రభుత్వం ప్రతీ ఏటా ప్రోత్సాహకంగా సత్కారిస్తున్న విషయం విదితమే. వరుసగా నాలుగో ఏడాది వి.కోట మండల వలంటీర్లకు అందిస్తున్న సేవామిత్ర, సేవారత్న, సేవా వజ్ర" పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమం వి.కోట పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణం వద్ద నిర్వహించారు. అవినీతికి తావు లేకుండా, పెన్షన్ల పంపిణీ, హాజరు, యాప్‌ల వినియోగం, నవరత్నాల అమల్లో భాగస్వామ్యం, రేషన్ డోర్ డెలివరీ, పెన్షన్ కార్డు, రైస్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేయించడం తదితర అంశాల్లో వాలంటీర్ల పని తీరే ప్రామాణికంగా అవార్డులకు ఎంపిక చేయడం జరిగింది. ప్రభుత్వ ఉద్యోగం కాకపోయినా కేవలం సేవ చేయాలనే తపనతో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్న మీ సేవలు గొప్పవి ..రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మన ప్రభుత్వం చేస్తున్న మంచిని చెప్పే భాధ్యత వాలంటీర్ల భుజస్కంధాలపైనే ఉందని తెలిపారు.

# ఎన్నికల ప్రచారం ప్రారంభించిన ఎమ్మెల్యే వెంకటేగౌడ

**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోటలో అట్టహాసంగా ఆరంభించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా మీ ఊరికి – మీ ఎమ్మెల్యే కార్యక్రమం ద్వారా మండలంలోని గోనుమాకులపల్లి పంచాయతీ నాగిరెడ్డిపల్లి, చిన్న శ్యామ, నామాల వంక నందు గడప గడపకూ వెళ్లి సంక్షేమ లబ్దిని అందించిన వై.ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి ఫ్యాన్ గుర్తుకి ఓటు వేసి గెలిపించమని అభ్యర్థించారు. గతంలో వృద్ధులు పెన్షన్ తీసుకోవాలంటే ఎక్కడో ఉన్న స్కూల్స్, కార్యాలయాలకి వెళ్లి గంటల కొద్దీ లైన్లో నిలబడాల్సిన పరిస్థితి ఉండేది. కానీ మన ప్రభుత్వం వచ్చాక వలంటీర్స్, సచివాలయం వ్యవస్థ తీసుకువచ్చి ప్రతినెల 1వ తేదిన పెన్షన్స్ అందిస్తున్నారన్నారు. దేశంలోనే ఇలాంటి వ్యవస్థ ప్రవేశపెట్టిన ఘనత మన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుంది. ఇటు సంక్షేమం అటు అభివృద్ధి చేస్తూ ముందుకు వెళ్తున్నాం, గత మూడు దశాబ్దాలలో ఎప్పుడు జరగని అభివృద్ధిని కేవలం ఈ రెండున్నర ఏళ్ళలో చేసి చూపించాం, అభివృద్ధి ఫలాలు మీరే చూస్తున్నారు. భవిష్యత్తులోనూ ఇలాగే కొనసాగాలంటే మీ మద్దతు నాకు ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాను. రానున్న ఎన్నికల్లో జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిని చేసు



కుందాం, ప్రజా సంక్షేమ పాలనను కొనసాగించుకుందామని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్, వి.కోట ఎంపిపి కె.యువరాజు, మండల కన్వీనర్ బాలగురునాథ్, వైస్ ఎంపిపి త మిమ్ ఖాన్, లక్ష్మణ్ రెడ్డి, యన్.వి.జి టీం సభ్యులు,వి.కోట మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్‌గా మిద్దెల హరి

### - శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ నాయకులు మాజీ ఆప్కో డైరెక్టర్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, వైఎస్ఆర్సిపి బీసీ సీనియర్ నాయకుడు మిద్దెల హరిని ఆంధ్రప్రదేశ్ ఆర్టిసి వైస్ చైర్మన్‌గా నియమించిన ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి, ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దానికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీసీలందరూ ఏకమై శ్రీకాళహస్తిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గత మెజార్టీ కంటే అత్యధిక మెజార్టీతో గెలుపొందే విధంగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# టెలి కమ్యూనికేషన్‌పై వినియోగదారులకు అవగాహన సదస్సు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న పరిసర ప్రాంతంలో హిందూ ముస్లిం కళ్యాణ మండపము నందు జరిగిన సమావే శంలో టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ వారి సౌజన్యంతో ట్రా య్ కాగ్ సభ్యులు చిట్టిబాబు ఆధ్వర్యంలో మంగళవారం పుత్తూరు రోడ్ నందు, కార్వేటినగరంలో వినియోగదారులకు సేవలు అందించడమే ట్రాయ్ లక్ష్యం అని తెలిపారు. కమ్యూనికేషన్ రంగంలో వినియోగదారుల ప్రయోజనాలను సంరక్షించడం కోసం టెలికాం నియంత్రణ సంస్థ, ట్రాయ్ ప్రధాన బాధ్యతలో ఒకటని అన్నారు.అదేవిధంగా వినియోగదారుల ఆధారిత అంశాలపై నిభందనలను మరియు ఆదేశాలను జారీచేస్తుంది అని అన్నారు.మానవుని దైనందిన జీవితంలో వినియోగించుకునే సేవలలో దూరవాణి అత్యంత ప్రాధాన్యత సంతరిం చుకున్నది చెప్పారు. ట్రాయ్ గణాంకాల ప్రకారం 117.1 కోట్ల వినియోగదారులు ఈ సేవలను మన దేశం లో వినియోగించుకుంటున్నారు అని మొబైల్ నంబర్ పోర్టబిలిటీ నీ 2006 లోనే తీసుకురాగా ఇప్పటి వరకు 80 కోట్ల మంది వినియోగదారులు పోర్టబిలిటీ అవకాశాన్ని ఉప యోగించుకున్నారు అని తెలియచేశారు.2025 సంవత్సరం నాటికి అందరూ బ్రాడ్ బ్యాండ్ సేవలు వినియోగంలోకి వచ్చేలా ట్రాయ్ కృషిచేస్తున్నారు.మొబైల్ టవర్స్ ఏర్పాటు చేయు విష యంలో ట్రాయ్ ఎలాంటి ఆదేశాలను జారీ చేయ్యదని ప్రతిఒక్కరు ఇది గమనించుకోవాలి అని తెలిపారు. ట్రాయ్ వినియోగదారులకు ఉచితంగా అందచేస్తున్నడు నాట్ డిస్టర్బ్ ఆప్, మై కాల్ ఆప్, మై స్పీడ్ ఆప్‌ను ఉపయోగించి మరింత సేవలను అందిపుచ్చుకోవాలి అని తెలిపారు. లాండ్ లైన్ నుండి మొబైల్ ఫోన్ కు కాల్ చేయాలి అంటే నంబర్ ముందు జీరో నీ చేర్చాలి అని తెలిపారు.స్ ఎం స్ ద్వారా కూడా 1900 పంపి మ్ న్ పి నీ చేసుకునే వెసులుబాటును కూడా ట్రాయ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఎస్ న్ ల్ అధికారులు ఎం. డి.కుదుష్ స్ డీ ఇ,హేమ భూషణ్ రాజు జె టి ఒ ,పద్మావతి,జ్ఞానతేజ ,సురేష్ ,రేష్మ ,లత, లక్ష్మి, చిరంజీవి,నీరజ,భారతి వందమంది వినియోగదారులు పాల్గొన్నారు.



# వలంటీర్ల సేవా దృక్పథానికి గర్విస్తున్నా

**- డిప్యూటీ సీఎం నారాయణస్వామి**

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి పేదలకు ప్రతి సంక్షేమ పథకాన్ని వలంటీర్ల ద్వారా వారి ఇంటి వద్దకే చేరవేస్తున్నారని డిప్యూటీ సిఎం, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కె.నారాయణస్వామి తెలిపారు. మంగళవారం జిడి నెల్లూరు మండల కేంద్రంలో నిర్వహించిన వలంటీర్‌లకు వందనం కార్యక్రమంలో డిప్యూటీ సిఎం ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి సచివాలయాల పరిధిలో ప్రతి 50 గృహాలకు ఒక వలంటీర్‌ను నియమించి అర్హత గల ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలను అందిస్తున్నారని తెలిపారు. డిప్యూటీ సీఎం వలంటీర్ల సేవలను కొనియాడారు. దేశ చరిత్రలో వలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టిన ఏకైక సీఎం మన జగన్ మోహన్ రెడ్డి అన్నారు. మండలంలో ఎన్నికైన సేవారత్నకు రూ. 30 వేలు, సేవ మిత్రకు రూ. 15 వేలు నగదును పంపిణీ చేసి వారి నిస్వార్థ సేవలకు డిప్యూటీ సీఎం సెల్యూట్ చేశారు. సెలవుదినాలతో సంబంధం లేకుండా ప్రతి నెలా ఒకటవ తేదీ అవ్వాతాతలకు, వికలాంగులకు వారి తలుపు తట్టి పెన్షన్‌లను అందజేస్తున్నారన్నారు. అవినీతికి తావులేకుండా ప్రజలకు సేవచేస్తున్న వలంటీర్ల సేవా దృక్పథానికి గర్విస్తున్నానని తెలిపారు. వలంటీర్‌లు అందిస్తున్న సేవలతో ప్రజల అభిమానాన్ని సంపాదించుకోగలిగారన్నారు. వలంటీర్‌లు అందిస్తున్న నిస్వార్థ సేవలకు ప్రోత్సాహకరంగా రాష్ట్ర ప్రభుత్వం సేవారత్నకు రూ.30 వేలు, సేవామిత్రకు రూ.15 వేలు అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపిక వలంటీర్లకు అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.







# భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు భేష్...

**- టీటీడీకి హెూం వ్యవహారాల పార్లమెంటరీ కమిటీ అభినందన**

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి దర్శనార్థం దేశం నలుమూలల నుండి విచ్చేస్తున్న భక్తులకు టీటీడీ దర్శనం, అన్నప్రసాదాలు, గదులు తదితర సౌకర్యాలను చక్కగా కల్పిస్తోందని శ్రీ బ్రిజ్‌లాల్ అధ్యక్షతన గల భారత హెూం వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ అభినందించింది. కమిటీ సభ్యులు మంగళవారం తిరుమల అన్నమయ్య భవనంలో టీటీడీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో ఎవి.ధర్మారెడ్డి టీటీడీ ఆవిర్భావం నుండి చేపడుతున్న వివిధ సామాజిక, ధార్మిక, సంక్షేమ కార్యకలాపాలను 40 నిమిషాల ఆడియో విజువల్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం కమిటీ ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ శ్రీవేంకటేశ్వర స్వామివారి దర్శనం గొప్ప అనుభూతిని మిగిల్చిందన్నారు. శ్రీవారి దర్శనం కోసం వస్తున్న యాత్రికులను, తిరుమల పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని టీటీడీ చేపడుతున్న చర్యలు బాగున్నాయని చెప్పారు. భక్తుల రద్దీ క్రమబద్ధీకరణ పద్ధతులు, పారిశుద్ధ్యం, భద్రతా చర్యలు, విపత్తుల నిర్వహణ ప్రణాళికలను ప్రశంసించారు. కమిటీ సభ్యులు బిప్లవ్ కుమార్ దేవ్, నీరజ్ శేఖర్, దిలీప్ ఘోష్, దులాల్ చంద్ర గోస్వామి, రాజా అమరేశ్వర నాయక్, డాక్టర్ సత్యపాల్ సింగ్, డాక్టర్ నిషికాంత్ దూబే, హెూం వ్యవహారాల శాఖకు చెందిన ఇతర అధికారులతో పాటు టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్‌వో నరసింహ కిషోర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ఎస్పీ మలికా గార్గ్, టీటీడీ, జిల్లా, పోలీసు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**- సకాలంలో విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరేలా బస్సు సౌకర్యం కల్పించాలి**
**- నిరంతరాయ విద్యుత్ సౌకర్యం కల్పించాలి**
**- పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలి - జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య**

**చిత్తూరు, మేజర్‌న్యూస్:** మార్చి 18 నుంచి 30 వరకు 116 కేంద్రాల్లో నిర్వహించిన పదవ తరగతి పరీక్షలు ఇటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య అన్నారు. మంగళవారం పదవ తరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించి కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణ అత్యంత కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య నిర్వహించాలని విద్యార్థులు సకాలంలో చేరేందుకు ఆర్టీసీ అధికారులు సహకరించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు చేరుకునేలా అన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల వారు చేయాల్సిన పనులు గురించి చర్చించారు. రెవెన్యూ అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉండేలా చూడాలని, స్క్వాడ్ ఏర్పాటు పర్యవేక్షణ ఉండాలని పోలీసు యంత్రాంగం పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు కావలసిన ఏర్పాట్లు చేయాలని, సకాలంలో ప్రశ్నాపత్రాలను ఇతర ప్రాంతాలకు చేరవేసేందుకు పోస్టల్ శాఖ కృషి చేయాలని అన్నారు. ఇందుకు తగిన వాహనాలను రవాణా శాఖ వారు అందించాలని అన్నారు. జిల్లాలో మొత్తం 22,594 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని చిత్తూరు జిల్లాకు సంబంధించిన



ప్రశ్న పత్రాలు ఐదు ఆరు తేదీలలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం పక్కన ఉన్న హై స్కూల్‌లో తీసకుంటారన్నారు. పోలీస్ శాఖ వారు తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కేంద్రం చుట్టూ సీసీ కెమెరాలు వినియోగించుకోవాలని విద్యాశాఖ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ రాజశేఖర్, జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఎన్నికల ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలి

**- మినహాయింపుకు ప్రత్యేక పరిస్థితులు వుండాలి**
**- ఎన్నికల సంఘం నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి**
**- జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** ఎన్నికల విధులలో అందరూ అధికారులు తప్పనిసరిగా పాల్గొని విజయ వంతం చేయాలని జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎన్నికల విధులు నుంచి మినహాయింపు కోరుతూ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారితో ఎస్ డి సి శివయ్య, డ్వామా పి డి రాజశేఖర్ ,ఇతర జిల్లా అధికారులు అభ్యర్థనలు చేసుకొన్న వారితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులు, దివ్యాంగులు, పాలు ఇచ్చే తల్లులు,గర్భిణీ స్త్రీలు, పదవీ విరమణ కు దగ్గరలో వున్న వారికి మినహాయింపు ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా అభ్యర్థులను భౌతికంగా పరిశీలించి మినహాయింపు పరిస్థితులను పరిశీలించారు.

# వైభవంగా సుబ్రహ్మణేశ్వర స్వామి గ్రామోత్సవం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో భీష్మ ఏకాదశి సందర్భంగా దేవస్థానంలో శ్రీస్వామి అమ్మవార్ల, శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారు, గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, దేవస్థానం ఈవో నాగేశ్వరావు పాలకమండలి సభ్యులు ప్రత్యేక ఆహ్వాన సభ్యులు పాల్గొన్నారు. ముందుగా అలంకారం మండపంవద్ద స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి. అనంతరం స్వామి అమ్మవార్ల, శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారు, గ్రామోత్సవం బయలుదేరారు బాబు అగ్రహారం కోనేరు మీదుగా శ్రీ కుమారస్వామి తిప్ప చేరుకొని ధూప దీప నైవేద్యం సమర్పించి స్వామివారికి విశిష్ట అలంకారంనీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి సభ్యులు కొండూరు సునీత, రమాప్రభ, లక్ష్మి దేవస్థానం అధికారులు అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, దేవస్థానం ప్రధాన అర్చకులు కరుణాకర్ గురుకుల్, ప్రధానార్చకులు దక్షిణామూర్తి, దేవస్థానం సిబ్బంది ఆలయ ఇన్‌స్పెక్టర్ హరియాదవ్, చైర్మన్ సీసీ సుదర్శన్‌రెడ్డి పసుపులేటి కామేశ్వరరావు, వెద పండితులు, పరిచారకులు పాల్గొన్నారు.



# టీటీడీ ట్రస్టుకు రూ.43 లక్షల విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** బెంగళూరుకు చెందిన యాక్సిస్ హెల్త్ కేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వ్యవస్థాపకుడు వర్ధమాన్ జైన్ టీటీడీలోని పలు ట్రస్టులకు రూ.43 లక్షలు విరాళంగా అందించారు. తిరుమల శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఈ మేరకు విరాళం డీడీలను టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డికి దాత అందజేశారు. ఇందులో ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.33 లక్షల 33 వేలు, ఎస్వీబీసీ ట్రస్టుకు రూ.10 లక్షల 11 వేలు చెక్కును అందించారు.



# జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు స్ట్రాంగ్ రూమ్ లు సిద్ధంగా ఉన్నాయి



## జిల్లా కలెక్టర్ డా జి. లక్ష్మీ శ

**(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)...** జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మిశ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం హాల్ నందు క్లెయిమ్స్, అండ్ అబ్జెక్షన్స్, అనోమాలిస్, అలాట్మెంట్ ఆఫ్ కామన్ సింబల్స్ పైగుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో విద్యుత్, త్రాగునీరు, ఫర్నీచర్ మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. 2023 ఏప్రిల్ 15 నుండి 2024 జనవరి 22 నాటికి 6,7 8 పార్మ్స్ 14,243 పెండింగ్ ఉన్నాయని తెలిపారు. అందులో ఫారం 6 కు సంబంధించి 6642, ఫారం 6 ఏ - 20, ఫారం 7 - 4648, ఫారం 8 - 2933 పెండింగ్ లో ఉన్న వాటిని వెంటనే పరిష్కరం చేయడం జరుగుతుందన్నారు. ఫారం 9,10,11 కు సంబంధించి టెక్నీకల్ సమస్య ఉందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల లో పార్టీల తరపున మంచి ఏజెంట్లును నియమించుకొని వారికి సంబంధించి జాబితాను రెడీగా ఉంచుకోవలని వారికి జిల్లా ఎన్నికల అధికారి నుండి గుర్తింపు కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని, ఏజెంట్లు కు శిక్షణ ఇచ్చుకోవలని రాజకీయ పార్టీ నాయకులు సూచించారు. నియోజకవర్గాలకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్ కూడా సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, సమస్య ఉన్న పోలింగ్ కేంద్రాల పై ఎక్కువ ఫోకస్ పెట్టడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ పెంచల్ కిషోర్, ఈ ఆర్ ఓ లు కోదండ రామిరెడ్డి, చంద్రముని, అతిది సింగ్, రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు తప్పవు

## నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి

**(తిరుపతి, మేజర్ న్యూస్)...** నగర పరిధిలోని నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు వినియోగిస్తే కటిన చర్యలు తప్పవని నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖాధి, కారి డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి హెచ్చరించారు. నగరపాలక సంస్థ కమిషనర్ ఆదేశాల మేరకు హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్-1 చెంచయ్య, శానిటరీ సూపర్ వైజర్-2 కె.సుమతి ఆధ్వర్యంలో మంగళవారం శానిటరీ ఇన్స్ స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు మేస్త్రీలు కలిసి ఆయా వార్డుల్లో హెూల్ సేల్, రిటైల్ షాపులలో, మార్కెట్స్, హెూట ల్స్, వీధి వ్యాపారస్థుల వద్ద తనిఖీ చేపట్టారు. నిషేధిత ప్లాస్టిక్ కలిగి నిభ ందనలు అతిక్రమించిన వారికి అప రాధ రుసుము విధించారు. నిబంధ నలకు విరుద్ధంగా ఉన్న సింగల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు, క్యారీ బ్యా గులు, నాన్ ఓవెన్ క్యారీ బ్యాగులు 60 జి.యస్ లోపు ఉన్న122 కేజీలు సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు. సీజ్ చేసిన 122 కేజీల ప్లాస్టిక్ వస్తువులను గాను సుమారు 60 వేల రూపాయలు అపరాధ రుసుం చేశారు. హెల్త్ అధికారి యువ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ ఇకపై నగరంలో నిరంతరం దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు చేపడతామన్నారు. ఉత్పత్తి దారులు, హెూల్ సేల్, రిటైల్ షాపులు, సూపర్ మర్కెట్స్, హెూటల్స్, వీధి వ్యాపారస్థులు ఇకపై సింగల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులు, 120 మైక్రాన్ లోపు క్యారీ బ్యాగులు, నాన్ ఓవెన్ క్యారీ బ్యాగులు ఉత్పత్తి చేయరాదని, నిల్వచేయరాదని, అమ్మరాదని ఆలా చేసినట్లయితే వరుసగా ఉత్పత్తి దారులకు మొదటిసారి రూ. 5000/- లు రెండవ సారి రూ.15000/- లు మూడవసారి రూ. 25000/- లు, హెూల్ సేల్ దారులకు నిలువ, అమ్మకం చేసినవారికి మొదటిసారి రూ. 1000/- లు రెండవసారి రూ. 5000/- లు మూడవసారి రూ. 10000/- విధించి మూడవసారి నిబంధనలు అతిక్రమించిన వారి ట్రేడ్ లైసెన్స్ ను రద్దు చేసి వారి షాపును సీజ్ చేస్తామని హెచ్చరించారు. వినియోగదారులు నగరపాలక సంస్థ వారితో సింగల్ యూజ్ ప్లాస్టిక్, నాన్ ఓవెన్ క్యారీ బ్యాగులు వాడకం, వినియోగం మానుకోవాలన్నారు. వినియోగదారులు నిబంధనలకు విరుద్ధంగా వాడితే మొదటిసారి రూ. 100/- లు రెండవసారి రూ. 500/- లు మూడవసారి రూ. 1000/- లు పెనాలిటీ విధించి వారి గృహములకు నగరపాలక సంస్థ కల్పించు సేవలను నిలుపుదల చేస్తామని హెచ్చరించారు.



# వలంటరీలకు సన్మాన కార్యక్రమం



**బంగారుపాలెం ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్...** బంగారుపాళ్యం మండలం వాలంటీర్లకు వందనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పూతలపట్టు నియోజకవర్గం శాసనసభ అభ్యర్థిడాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ వాలంటీర్లకు సేవా వజ్రా,సేవా రత్న, సేవా మిత్రా,అవార్డులు పొందిన వారికి శుభాకాంక్షలు సేవా రత్న అందుకున్న తిమ్మోజిపల్లె సచివాలయం పల్లవి,టేకుమంద సచివాలయం సరస్వతి, కీరమంద సచివాలయం డిల్లీరాజా,సంక్రాంతి పల్లె సచివాలయం శోభారాణి,కుర్మాయిపల్లె సచివాలయం శ్రావణి మరియు సేవా మిత్ర 364 అందుకోన్నారు.తెలియజేశారు. కరోనా కలవరపెట్టినా.. వరదలు వణికించినా.. ఎక్కడా తలొగ్గక.. ఆదివారమైనా, పండగైనా, సెలవైనా తొలి కోడి కూయకముందే, తూర్పు తెలవారకముందే, చిక్కటి చిరునవ్వుతో అవ్వా తాతలను, అక్క చెల్లెమ్మలను, అన్నదమ్ములను ఆప్యాయంగా పలకరించి, చిరునవ్వుతో పెన్షన్లు అందించడంతో పాటు.. జగనన్న ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలబడి లంచాలు, వివక్షకు తావులేకుండా ప్రభుత్వ సేవలందిస్తున్న నిస్వార్ధ సేవా సైనికులైన వాలంటీర్లను అభినందిస్తూ, ఇదే స్ఫూర్తితో నిరంతరం వారు సేవలు కొనసాగించేలా ప్రోత్సహిస్తూ అందిస్తున్న చిరు సత్కారం అందజేసిన డాక్టర్ సునీల్ కుమార్ ఈ కార్యక్రమంలో ఎంపిపి అమరావతి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మెన్ పాలేరు రామచంద్రా రెడ్డి,జడ్పిటిసి సోమశేఖర్, సింగిల్ విండో చైర్మెన్ దత్తాత్రేయ రెడ్డి చిత్తూరు జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి,రాష్ట్ర కురబ కార్పోరేషన్ చైర్మెన్ అమర్నాధ్,బంగారుపాళ్యం సర్పంచ్ ఉమాదేవి క్రిష్ణమూర్తి ,తగ్గువారి పల్లె సర్పంచ్, వాణిప్రియ, పాలేరు సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, జిల్లేడు పల్లె సర్పంచ్ భారతి,,అరుణామల్ రెడ్డి ఎంపిడిఓ,ఈఓపిఆర్డి హరిప్రసాద్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు..



# రామగిరి లో జగనన్న సురక్ష 2 కార్యక్రమం... వైసీపీలో చల్లారని వర్గ విభేదాలు...



**పిచ్చాటూరు మేజర్ న్యూస్...** పిచ్చాటూరు మండలం రామగిరి సచివాలయ పరిధిలో ఉదయం 10 గంట లకు జగనన్న సురక్ష కార్యక్రమం వైద్యాధికారి ముని చరిత అధ్యక్షతన నిర్వహించారు, ఈ కార్యక్రమంలో వై ఎస్ఆర్సిపి మండల కన్వీనర్ కేవీ చల పతి రాజు, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ నాయుడు, ఎంపీటీసీ రమేష్ రాజు, వైసిపి మండల ఉపాధ్య క్షులు సుబ్రహ్మణ్యం రెడ్డి,స్థానిక ఆల య కమిటీ చైర్మన్ కేవీల్ వెంకటేష్ త దితరులు పాల్గొనగా వారిని గ్రామ స ర్పంచ్ కు సమాచారం అందించ లే దని సర్పంచ్ ఈ సతీష్ అడ్డుకు న్నారు తోడుగా స్థానిక కార్యకర్త ఏ సతీష్ సర్పంచ్ కు సమాచారం ఇవ్వ కుండా ప్రోటోకాల్ పాటించకుండా కార్యక్రమాన్ని ఎలా నిర్వహిస్తారని వారిని ప్రశ్నించారు, అందుకు వారు ప్రభుత్వ కార్యాక్రమానికి ప్రోటోకాల్ వర్తించదని సమాధానమిచ్చారు తర్వాత కార్యక్రమాన్ని అడ్డుకోగా పోలీ సులు జోక్యంతో సద్దుమణిగి వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి మండల అధ్యక్షులు నాయకులు చేతులమీదుగా జగనన్న సురక్ష కార్డులు అందించి వెళ్ళారు, ఈ వర్గ పోరు వలన సురక్ష శిబిరానికి రావలసిన ప్రజలు రోగుల కంటే అధికారులు నాయకులే ఎక్కువ సంఖ్యలో హాజరవ్వడం గమనిక.ఆ తర్వాత కార్యక్రమంలో పాల్గొన్న రోగులకు చికిత్స అందించి లబ్ధిదారులకు 25 లక్షల వరకు పెంచిన డిజిటల్ కార్డులు అందించి కంటి పరీక్షలు చేపట్టి కార్యక్రమంలో పాల్గొన్న రోగులకు చికిత్స అందిం చారు. ఆయుర్వేద వైద్యు లు, ఎస్పై వెంకటేశ్వర్లు,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా వర్కర్లు, మహిళా పోలీస్ రోషన్ జహనా, సచివాలయ సిబ్బందులు వాలంటీర్లు పాల్గొన్నారు. కొసమెరుపు ఏమిటంటే నాయకులు తీరు వలన కార్యకర్తలు ఇబ్బంది పడడం ఎన్నికల దగ్గర సమయంలో ఇలాంటివి కొత్తగా వచ్చిన నాయకు నికి ఇబ్బంది కలగడం తప్పదని సామాన్యులు గుసగుసలాడుతున్నారు.

# నూతన సీసీ రోడ్డు ప్రారంభం

## నూతన రోడ్లతో మరింత సుందరంగా తిరుపతి నగరం : ఎమ్మెల్యే భూమన

**(తిరుపతి, మేజర్ న్యూస్)...** నూతన రోడ్లతో తిరుపతి నగరం మరింత అభివృద్ధి చెందిందని, దీంతో నగరం మరింత సుందరంగా తయారైందని ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి స్పష్టం చేశారు. నగర పరిధిలోని 44వ డివిజన్ మధురానగర్ లో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లు, డ్రైన్లను టీటీడీ చైర్మెన్, ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, కార్పొరేటర్ వరికుంట్ల నారాయణతో కలిసి ప్రారంభించారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ 41 లక్షల రూపాయల వ్యయంతో మధురా నగర్లో నిర్మించిన సిసి రోడ్డు, భూగర్భ డ్రైనేజి పైప్ లైనును ప్రారంభించామని తెలిపారు.రెండు సంవత్సరాల ముందు వచ్చిన అధిక వర్షంలో మధురా నగర్లో డ్రైనేజి వ్యవస్థ సరిగా లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని, కౌన్సిల్ ఆమోదంతో నూతన డ్రైనేజిని నిర్మించామన్నారు. నగర అభివృద్ధికి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ప్రోత్సాహంతి కౌన్సిల్ సభ్యులు, కమిషనర్ సహకారంతో నగర అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి, డిఈ విజయకుమార్ రెడ్డి, నాయకులు దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, నాగిరెడ్డి, దేవదానం, యోగాంజనేయ రెడ్డి, అశోక్ రెడ్డి, లడ్డీ వెంకటేష్, తలారి రాజేంద్ర, శ్యామల, పుణిత, కాంట్రాక్టర్ బొగ్గుల వెంకటేష్ పాల్గొన్నారు.





# నూతన ఏ.వి.ఎస్.ఓ గా వై సతీష్ కుమార్.

**తిరుచానూరు(మేజర్ న్యూస్):** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి నూతన ఏ.వీ.ఎస్.ఓ గా వై.సతీష్ కుమార్ నియమితులయ్యారు.వీరు గతంలో తిరుమల సెక్టార్ 3 లో విధులు నిర్వర్తించారు. తిరుచానూరుకు బదిలీ పై వచ్చిన ఏ.వీ.ఎస్.ఓ కు విజిలెన్స్ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వై.సతీష్ కుమార్ మాట్లాడుతూ శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి బదిలీపై రావడం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు. శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనార్థం విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తామని అన్నారు



## రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీజ్ఞాన ప్రసూనాంబిక దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానమునకు దేశ భక్తులకు సౌకర్యార్థం కోసం దిగువ సన్నిధి వీధి నుంచి తేరు వీధికి 40 అడుగులతో రోడ్డు నిర్మాణ పనులను శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, దేవస్థానం ఈవో నాగేశ్వరావు, ఇంజనీరింగ్ శాఖ అధికారులతో కలిసి పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ దేవస్థానంకు విచ్చేసిన భక్తులు సౌకర్యం కోసం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాజగోపురం వద్ద ఉన్న పుష్పగిరి మఠం వద్ద షాపులుకి నిధులు కేటాయించి వారికి అందజేశారు. గత రెండు సంవత్సరాలుగా వృధాగా ఉన్న స్థలాలునీ 40 అడుగుల రోడ్డుని ఏర్పాటు చేసేదానికి పనులను పరిశీలించడం జరిగింది. ఈ మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పార్కింగ్కు ఉండే విధంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ నూకరత్నమ్మ, ఏఈఓ ధనపాల్, కృష్ణారెడ్డి, సతీష్ మాలిక్, ఏఈ శివ కిషోర్, వేణుగోపాల్ రెడ్డి, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆన్ పాసివ్ ఆప్ మరో లిల్లీ ఆప్ అవనుందా?

**- ఆన్ పాసివ్ ఆప్‌కు హద్దు అదుపు లేకుండా విస్తరిస్తుంది**

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలం లోని ప్రజలు లిల్లీ ఆప్‌లో దాదాపు మూడుకోట్లు పోగొట్టుకొని కొంచెం కుదుటపడుచున్న వేళ మళ్ళీ ఇంకో ఆప్ ప్రజల ముందు ప్రత్యక్ష మైనది. ఇదికూడా చైన్ లింకేజ్ మల్టీ లెవల్ మార్కెటింగ్ సంస్థ. దీనిని 9 ఆగష్టు 2021 న ఆన్ పాసివ్ టెక్నాలజీస్ ప్రైవేట్ కంపెనీగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేశారు. ఇందులో 97 డాలర్లు కట్టి జాయిన్ అయితే చైన్ లింకు మార్కెట్ ఇందులో ప్రొడక్ట్స్ అమ్మడం, కొనడం, ఇతరులను చేర్పించడం చేయడం వలన కమీషన్ వస్తుంది. లిల్లీ ఆప్ తరహాలో చాపకింద నీరులా సామాన్య ప్రజలే కాకుండా ఉద్యో గస్తులు సైతం తమ సంపాదనే కాకుండా ఇతరుల వద్ద అప్పులు చేసి ఇందులో పెట్టుబడులు పెడుతున్నారు. వీళ్ళు పెట్టుబడులు పెట్టడమే కాకుండా బయటి ప్రాంతంలో గల తమ బంధువులకు కూడా ఈ ఆప్‌ను చూపించి దీనిని చాపకింద నీరులా విస్తరిస్తున్నారు. ఇంతకూ ఈ ఆన్ పాసివ్ ఆప్ చట్టబద్ధత కల్గిఉందా? అనే పలు అనుమానాలకు తావిస్తుంది. ఈ ఆప్ గనుక లిల్లీ ఆప్ లా మండలం లో దాదాపు 5-6 కోట్లు ఇటు ప్రజలు,అటు ఉద్యోగస్తులు సైతం పోగొట్టుకునే పరిస్థితి ఉందని ఆనోట, ఈనోట గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇందులో ఎంత వరకు నిజం ఉందో వేచిచూడాల్సిందే.

## పుల్లూరులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

**ఐరాల, మేజర్‌న్యూస్:** సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి మన రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్ చేయడమే ముఖ్య లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష అను కార్యక్రమాన్ని ప్రారంభించారని ఐరాల ఎం పి డి ఓ కుసుమకుమారి అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రెండోవిడ త- జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంగళవారం ఐరాల మండలంలో పుల్లూరు గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికార్లు డాక్టర్ స్వాతీ సింధురా, డాక్టర్ రాజేశ్వరి, జనరల్ సర్జన్, జనరల్ మెడిసిన్, గైనకాలజిస్ట్, ఆప్తమాలజిస్ట్,డెంటల్ ఆర్జిన్ ఆప్తో మెట్రిస్ స్పెషలిస్టులు, ఆరోగ్య విస్తరణ అధికారి శివయ్య, ఫార్మసిస్టులు, ఎఏయన్‌యం ,ఆశా కార్యకర్తలు, యం ఎల్‌హెచ్ పిలులు, సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొని ప్రజలకు ఉచిత సేవలను అందించారు. ఈ మహోత్తర కార్యక్రమంలో ఐరాల మండల వై ఎస్ ఆర్ సిపి కన్వీనర్ పి.చంద్ర శేఖర్ రెడ్డి,(బుజ్జి రెడ్డి) పుల్లూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ పి సి మునిరత్నం, జిల్లా పంచాయతీ రాజ్ కమిటీ ఛైర్మెన్ ప్రతాప్ రెడ్డి, కార్యదర్శి శ్యామల,ఐసీ డి ఎస్ సూపర్ వైజర్ సరళ కుమారి ,పబ్లిక్ హెల్త్ నర్సు వేదవతి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఊరందూరు బియ్యపు మధుసూదన్ రెడ్డి అడ్డ

**శ్రీకాళహస్తి రూరల్ మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని ఊరందూరు హరిజనవాడలో జగనన్న చేసిన అభివృధి, సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియచేస్తూ ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్ర రెడ్డి ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపలో మంగళ హారతులు ఇస్తు ఈసారి మళ్ళి బియ్యపు మధుసూధన్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటాం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో రంగయ్య, బ్రంహనందం, సంజీవయ్య,నరేంద్ర, అరుణాచలం,వినోద్, విజయకుమార్, బాషా, సునీల్ కుమార్,శ్రీనివాసులు, మని, దాము, గాంధీ, రాఘవ, సుధాకర్, సోము, మోహన్, గిరి, లక్ష్మయ్య, విజయ్ భాస్కర్ రెడ్డి,చంద్ర రెడ్డి,దిలీప్,సాయి,శివ,నవీన్, ముని, పవన్, మురళి, నేతాజీ, గోపి, హేమాద్రి,వైస్ ఎంపిపి భాను యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ మధు రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, చుక్కల కిరణ్, మధుమోహన రెడ్డి, రాఘవ రెడ్డి, గుణశేఖర్ రెడ్డి, వెంకటేష్ నాయుడు, చెంగల రాయుడు, వయల మనోహర్ రెడ్డి, మునిరాజా, ముద్ధమూడి రవి,కలివెలయ్య, శ్రీనివాసులు రెడ్డి,చెంచయ్య యాదవ్, ప్రసాద్ నాయుడు,రేపలి మలి, రమణ, అమర్, సురేంద్ర యాదవ్,గురవయ్య మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బహుళ జాతి కంపెనీలతో మెగా జాబ్‌మేళా





**చిత్తూరు, మేజర్‌న్యూస్:** చిత్తూరు పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్, టెక్నాలజీ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో రీజినల్ మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ రీజినల్ మెగా జాబ్ మేళాకు ఏ పి ఎస్ ఆర్ టి సి వైస్ ఛైర్మన్ విజయనందా రెడ్డి, జనరల్ మేనేజర్ హెచ్.భారతి, డాక్టర్ యం మోహన్ బాబు,ప్రిన్సిపల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తిరుపతి, ప్రకాశం, నెల్లూరు, అన్నమయ, కడప సత్య సాయి, అనంతపూరు, నంద్యాల, కర్నూల్ జిల్లాలకు సంబందించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారులు పాల్గొనారు. ఈ సందర్భంగా పి ఎస్ ఆర్ టి సి వైస్ ఛైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువత చిన్న ఉద్యోగమైనా నిరాశ చందకుండా ఉద్యోగంలో చేరి అబివృద్ధి చెందాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మన రాష్ట్రంలో వివిధ పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని యువత తమ కాళ్ళ మీద తమ నిలబడుకునేందుకు ప్రతి ఒక్కరూ ఒక ఉద్యోగంలో చేరి ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. ఈ రీజినల్ మెగా జాబ్ మేళాలో వివిధ రంగాలకు చెందిన 110 బహుళ జాతీయ కంపెనీ ప్రతినిధులు హాజరు కాగా,3862 మంది ఉద్యోగ అభ్యర్డులు హాజరూ కాగా వారిలో 1,667 మంది ఉద్యోగ అవకాశాలు పొందారని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గుణశేఖర్ రెడ్డి తెలిపారు.

# శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో టిడిపి ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి., హెూం అఫైర్స్ పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ బ్రిజ్ లాల్, కమిటీ సభ్యులు, త్రిపుర ఎక్స్ సీఎం బిప్లబ్ కుమార్ దెబ్, సినీ నటి సుహాసిని., కమెడియన్ రఘులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. అలాగే మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..తిరుమలలో రాజకీయాలు మాట్లాడటం సూచనీయమన్నారు. స్వర్గీయ ఎన్టి రామారావు సీఎంగా ఉన్ననాటి నుంచి తిరుమలలో రాజకీయాలు మాట్లాడకూడదనే నిబంధనలు ఉన్నాయని తెలిపారు. అదే సంప్రదాయాన్ని చాలమంది సీఎంలు కొనసాగిస్తూ వస్తున్నారని అన్నారు. తిరుమల పవిత్రతను దిగజార్చే విధంగా కొందరు ఎమ్మెల్యేలు., మంత్రులు చేస్తున్న వ్యాఖ్యలు చేసి పవిత్రత దిగజార్జ వద్దని సూచించారు.

**శ్రీవారి సేవలో ఏపీ మంత్రి కారుమూరి నాగేశ్వర రావు**

తిరుమల శ్రీవారిని ఏపీ మంత్రి కారుమూరి నాగేశ్వర రావు దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల ఏపీ మంత్రి కారుమూరి నాగేశ్వర రావు మీడియాతో మాట్లాడుతూ.ప్రజలు సుభిక్షంగా ఉండాలని స్వామి వారిని ప్రార్థించానన్నారు. సీఎం ప్రవేశ పెట్టిన పథకాల ద్వారా ప్రజలు సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు నాడు నేడు ద్వారా మరింత మంచి జరగాలని కోరుకున్నానని అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజలు జగన్ మోహన్ రెడ్డే కావాలి-రావాలి కోరుకుంటున్నారని అన్నారు. చంద్రబాబు పాలనలో సంక్షేమం శూన్యమన్నారు. ప్రజలకు అన్నివిధాలా ఆదుకున్న నేత సీఎం జగన్ మాత్రనే అని కొనియాడారు. పార్టీ ఓ కుటుబం లాంటిది మా కుటుంబ సమస్య మేమే తీర్చుకుంటామని చెప్పిన ఆయన ఒకరిద్దరు భయటకు వెళ్లిపోతే వారి వ్యక్తిగతం అన్నారు. తెలంగాణను తగలేసి ఏపీని తగలపెట్టడానికి షర్మిల వచ్చిందని ఎద్దేవా చేశారు.నిజం జగన్ అబ్బద్ధం చంద్రబాబు అని ప్రజలు అంటున్నారు చెప్పిన ఆయన భువనేశ్వరి నిజం గెలవాలని కార్యక్రమం చేపట్టారని కచ్చితం నిజం అయిన జగన్ గెలుస్తారని తెలియజేశారు.

**శ్రీవారి సేవలో తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్**

తిరుమల శ్రీవారిని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ..ప్రజాపాలన కావాలని-రావాలని కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టంగట్టరని అన్నారు. 70 రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అభయహస్తం ఆరు గ్యారంటీలను సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అమలు చేస్తున్నామన్నారు, ఇప్పటికే కొన్ని హామీలు అమలు చేసి ప్రజలకు అందిస్తున్నామని స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.



# అన్నా క్యాంటీన్ ప్రారంభ వేడుక

## పాల్గొన్న నారా భువనేశ్వరి

